

# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 2, నవంబర్ 2024 | 16 పేజీలు

## బుద్ధవనాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం



16లో.. మంత్రి జూపల్లి కృష్ణారావు




# నియోజకవర్గంగా పురుడుపోసుకోనున్న మోత్కూరు అసెంబ్లీ

- విశిష్ట సేవలు అందించిన ఉద్దండ నేతలు
- నియోజకవర్గం ఏర్పాటుకు సన్నాహాలు
- రాజకీయ ఆశావాహుల్లో పెరుగుతున్న ఆశలు

భువనగిరి, ప్రభాతవార్త : 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పచ్చజెండా ఊపే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో రూపొందించిన విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని అసెంబ్లీ స్థానాలను ఏర్పాటు చేసుకోవచ్చు అంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో స్పష్టతను ఇచ్చింది. తెలంగాణ పునఃవ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 26(1) ప్రకారం రాజ్యాంగంలోని ఆర్టికల్ 170లో ఉన్న నిబంధనలకు లోబడి ఈ చట్టంలోని సెక్షన్ 15 ఎలాంటి పక్షపాతం లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం 2026 తరువాత మొదటి జనాభా గణను ప్రచురించిన తరువాత రాష్ట్ర అసెంబ్లీలో సీట్ల సంఖ్యను పెంచుకునే వెసులుబాటును కల్పించడంతో పాటు ఆ ప్రక్రియకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం అడుగులు వేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుంది.





# దండుమల్కాపురంలో రోడ్డు ప్రమాదం

- ఆగిఉన్న కారును వెనుకనుంచి ఢీ కొట్టిన బస్సు
- కారులో ప్రయాణిస్తున్న భార్య, భర్తలు ఇద్దరు దుర్మరణం

**చౌటుప్పల్, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65పై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న కారును వెనుక నుంచి ఓ ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలం ఇప్పలగూడెంకు చెందిన బొబ్బలి నర్సింహారెడ్డి(60), అతని భార్య సరోజ(55)లు దుర్మరణం చెందారు. మృతులు హైద్రాబాద్‌లో సమీప బంధువుల ఇంట్లో జరిగిన పుట్టిన రోజు వేడుకులకు హాజరై తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో దండుమల్కాపురం గ్రామ స్టేజి వద్ద ఉన్న దాబాల వద్ద కారును రోడ్డు పక్కన ఆపారు. అదే సమయంలో హైద్రాబాద్ నుంచి వైజాక్‌కు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు కారును వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది.

2 లో..

# జోరువాన

- వరి, పత్తి చేలకు తీరని నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- పండగపూట తీవ్ర ఆందోళనలో రైతన్న

2 లో..



2 లో..

నల్లగొండ, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. నల్లగొండ కట్టంగూరు, నార్కట్‌పల్లి, చిట్యాల, మద్దిరాల, రామన్నపేట, పోచంపల్లి, ఆలేరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. అత్యధికంగా కట్టంగూర్‌లో 10.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నల్లగొండ జిల్లా కేంద్రంలోనూ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం సుమారు నాలుగు గంటల పాటు కురిసింది.

16లో...



# ఎగనామం పెట్టిన అధికారులపై కొరడా

- సోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్
- ఆకస్మిక తనిఖీలతో హడల్

2 లో..

గుండాల ప్రభాతవార్త: విధులకు ఎగనామం పెట్టిన వివిధ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు కొరడా జలపిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన గుండాల మండలంలోని తహసిల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడంతోపాటు మండల కేంద్రంతోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ...

# నియోజకవర్గంగా పురుడుపోసుకోనున్న మోత్కూరు అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ప్రతి పార్లమెంట్ స్థానంలో రెండు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశాలు కనిపిస్తుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు మండల కేంద్రాన్ని నూతన అసెంబ్లీ స్థానం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించే కార్యక్రమాల వైపు కదలిక కనిపిస్తుంది. వాస్తవంగా భౌగోళికంగా, ప్రజల సౌకర్యార్థం మోత్కూరు పాత తాలుకస్థానాన్ని 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ కేంద్రాన్ని ప్రకటిస్తే అడ్డగూడూరు, గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం) మండలాల పరిధిలోని ప్రజానీకానికి మెరుగైన సేవలు అందే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఎంతోమంది మోత్కూరు పాత తాలుక స్థాయిలోని ఉద్దండ నేతలు నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రద్దు అయిన రామన్నపేట అసెంబ్లీ స్థానానికి విశిష్ట సేవలు అందించారు. 1999 నుంచి 2004 వరకు అడ్డగూడూరు మండలానికి చెందిన మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి రామన్నపేట నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారు. 1978,1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మోత్కూరు మండలం బొడ్డుగూడెం గ్రామానికి కొమ్ము పాపయ్య ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో పాటు, పీ.అంజయ్య క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 1985, 1989, 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన బుర్రం యాదగిరిరెడ్డి రద్దు అయిన రామన్నపేట అసెంబ్లీ స్థానానికి హ్యాట్రిక్ విజయాన్ని సాధించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రాజకీయ సేవలు అందించారు. అలాగే ప్రస్తుతం ఆత్మకూరు(ఎం) మండలం పారిపల్లి గ్రామానికి చెందిన బూడిద భిక్షమయ్యగౌడ్ సైతం అసెంబ్లీ స్థానాల పునర్విభజన తరువాత ఆలేరు స్థానం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ఈ ప్రాంతానికి విశిష్ట సేవలు అందించారు. దీంతో పాటు ఎంతో మంది రాజకీయ ఉద్దండ నేతల రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మోత్కూరు తాలుకా కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేయబోయే అసెంబ్లీ స్థానాల పెంపులో ప్రాతినిధ్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజానీకం పాలకుల ముందు డిమాండ్‌లు పెడుతున్నారు. వాస్తవంగా తెలంగాణ ఉద్యమ పోరాటంలో మలిదశ ఉద్యమంలో అమరుడైన తొలి ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి స్వగ్రామం సైతం మోత్కూరు మండలం పొడిచేటి గ్రామం. సినీగేయ జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ స్వగ్రామం సైతం గుండాల మండలం సుద్దాల. ఇదిలా ఉండగా .. భౌగోళికంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉన్న మోత్కూరు మండల కేంద్రాన్ని అసెంబ్లీ స్థానంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గతంలో అఖిలపక్షాల నేతలు పార్టీల తారతమ్యం లేకుండా ఆందోళన కార్యక్రమాలను స్వీకరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా ... ప్రస్తుతం ఆలేరు నియోజకవర్గంలో 8 మండలాలు, తుంగతుర్తి నియోజకవర్గంలో 9 మండలాలు ఉన్నాయి. రామన్నపేట నియోజకవర్గం రద్దు అయిన తరువాత గుండాల, ఆత్మకూరు మండలాలు ఆలేరు నియోజకవర్గంలో విలీనం చేయగా, మోత్కూరు, అడ్డగూడూరు మండలాలను తుంగతుర్తి నియోజకవర్గంలో విలీనం చేయడంతో రాజకీయ ప్రస్థానాన్ని దశాబ్ధాల తరబడి నుంచి ప్రారంభించిన నేతల ఆశలపై నీళ్ళు చల్లినట్లు అయింది. ఇటీవల కేంద్రం ప్రభుత్వం అసెంబ్లీ స్థానాల పెంపు ప్రక్రియపై కసరత్తు ప్రారంభిస్తున్న తరుణంలో తిరిగి రాజకీయ నేతల్లో మళ్ళీ ఆశలు చిగురించినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా మోత్కూరు మండలంలో 13,921 మంది జనాభా ఉండగా, అందులో 6980 మంది పురుషులు, 6941 మంది స్త్రీలు, గుండాల మండలంలో 31,385 మంది ఉండగా అందులో 15,773 మంది పురుషులు, 15,612 స్త్రీలు, అడ్డగూడురు మండలంలో 25,849 మంది జనాభా ఉండగా, అందులో 12,901 మంది పురుషులు, 12,948 స్త్రీలు, అదేవిధంగా ఆత్మకూరు(ఎం) మండలంలో 29,479 మంది జనాభా ఉండగా, 14,979 మంది పురుషులు, 14,500ల మంది స్త్రీల జనాభా, 2011 జనాభా లెక్కల ప్రకారం కలిగి ఉన్నారు. ప్రస్తుతం మోత్కూరు పాత స్థలిక పరిధిలోని మండలాల పరిధిలోని 1,16,558 మంది జనాభా కలిగి ఉన్నారు. మోత్కూరు పట్టణ కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటిస్తే సమీప మండలాలకు కేవలం 15 కిలోమీటర్ల దూరంలోనే నియోజకవర్గం ఉంటుంది. ఇప్పటికే ఈ మండలాలకు సంబంధించిన ట్రాన్స్‌కో, సబ్‌రిజిస్ట్రార్, అగ్నిమాపక, సబ్‌ట్రెజరీ, ఐసీడీఎస్ కేంద్రాలు మోత్కూరు మండల కేంద్రం నుంచే సేవలు అందుతున్నాయి. జిల్లాల పునర్విభజనలో భాగంగా ఇతర ప్రాంతాల్లో కలిగిన గ్రామాలను తిరిగి పాత మండల కేంద్రాలను కలిపి మోత్కూరు కేంద్రంగా అసెంబ్లీ కేంద్రంగా సేవలు అందిస్తే ప్రభుత్వాలు అందించే సంక్షేమ ఫలాలు అర్హులైన నిరుపేదల దరికి చేరే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఉద్దండ నేతలకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన మోత్కూరు కేంద్రాన్ని వచ్చే అసెంబ్లీ పునర్విభజన స్థానాల ప్రాతినిధ్యం కల్పించేందుకు ఈ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు ఏ మేరకు చొరవ చూపుతారా వేచి చూడాల్సిందే.




# జోరువాన

మొదటి పేజీ తరువాయి

వర్షం కురుస్తున్నంత సేపు పట్టణంలో కరెంటు సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. బుధవారం రాత్రి తొమ్మిది గంటల వరకు ఉన్న సమాచారం మేరకు.. ఉమ్మడి జిల్లా పరిధిలోని సుమారు 30 మండలాల్లో వర్ష ప్రభావం కనిపించింది. 10.2 సెంటీమీటర్ల వర్షపాతంతో కట్టంగూర్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా వర్షపాతం నమోదైంది. తర్వాత నల్లగొండలో 4.6 సెంటీమీటర్లు, నార్కట్‌పల్లిలో 4.0, చిట్యాలలో 2.8, సూర్యాపేట జిల్లాలోని మద్దిరాలలో 4.2, మేళ్లచెర్వులో 1.6 సెంటీమీటర్ల వర్షం పడగా మోతె, నూతనకల్, అనంతగిరి, అర్వపల్లి, నాగారం, తుంగతుర్తి, నడిగూడెం తదితర మండాలల్లో ఓ మోస్తరు కురిసింది. యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్‌లో అత్యధికంగా 3.0 సెంటీమీటర్లు, రామన్నపటలో 2.9, పోచంపల్లిలో 2.3, వలిగొండ, ఆలేరులో 1.8 సెంటీమీటర్ల చొప్పున, మోటకొండూర్‌లో 1.6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మోత్కూరు, రాజాపేట, భువనగిరి, తుర్కపల్లి, అడ్డగూడూరు తదితర మండల్లాల్లోనూ వర్ష ప్రభావం కనిపించిందది.

### తడిసిన దాన్యం ...

ప్రస్తుం ఉమ్మడి జిల్లా అంతటా వరి కోతలు ముమ్మరంగా సాగుతుండగా పత్తి పంటకూడా ఏరుతున్నారు. ఈ క్రమంలో కురిసిన వర్షంతో ఆయా మండలాల్లోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లే. కోతలకు సిద్దంగా ఉన్న వరి పంట ఈ వర్షంతో పలుచోట్ల నేలవాలింది. ఇదే సమయంలో ఈదురుగాలులు వీయడంతో వడ్ల కూడా నేలరాలినట్లు తెలస్తున్నది. ఇక మరోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు సైతం తడిసిపోయాయి. నల్లగొండ, కట్టంగూర్, నార్కట్‌పల్లి, రామన్నపేట తదితర మండలాల్లోని ఐపిపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసినట్లు తెలిసింది. నల్లగొండ పక్కనే ఉన్న అర్జాలబావి కేంద్రంలో భారీ వడ్లు వచ్చి ఉన్నాయి.

వర్షానికి ఈ వడ్లు తడవడంతో రైతుల్లో తతీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది. తిరిగి వడ్లను ఆరబెట్టి తేమశాతం 17 వస్తేనే కొనుగోలు చేయనున్నారు. ఇలాంటటి పరిస్థితి మిగతా చోట్ల కూడా నెలకొంది. ఇక పత్తిరైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఇటీవల తరచుగా కురుస్తున్న వర్షంతో చేలపైన ఉన్న పత్తి నాణ్యత దెబ్బతిన్నది. తాజాగా బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతోనూ ఏరడానికి సిద్దంగా ఉన్న పత్తి చేలపైనే తడిసి ముద్దైంది. ఇప్పటికే పత్తి పంటకు మద్దతు ధర లభిస్తున్న పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆలస్యంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా వాటిల్లోనూ కొనుగోళ్లు ఊపందుకోలేదు. పత్తిలో తేమ శాతం 8 వరకు ఉంటేనే సీసీఐ కేంద్రాల్లో కొనుగోలు చేస్తారు. కానీ వర్షాలతో చేలపైనే పత్తి తడవడంతో తేమశాతం 15 నుండి 20 శాతం వరకు ఉంటుండడంతో సీసీఐ కొనుగోలు చేయడం లేదు. దీంతో మరోప్రత్యామ్నాయం లేక రైతులు గ్రామాల్లోని దళారులను ఆశ్రయించి అమ్ముకుంటున్నారు. దీనివల్ల క్వింటాలుకు 5,800 నుండి 6,500 రూపాయలకు మించి ధర రావడం లేదు. సుమారు క్వింటాకు వెయ్యి రూపాయల వరకు పత్తి రైతు నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. తడిసిన ధాన్యం లేదా పత్తిని తేమ శాతంతో సంబంధం లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

# దండుమల్కాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదాంలో కారు నుజ్జు నుజ్జు అయి అందులో ఉన్న భార్య, భర్తలు ఇద్దరు తీవ్ర గాయాలకు గురై అక్కడికకడే మృతి చెందారు. కారు డ్రైవర్ మహేష్ తీవ్ర గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు నర్సింహారెడ్డి భ్యాంకు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం నకిరేకల్ కోర్టులో న్యాయవాధిగా పనిచేస్తున్నాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.

కాగా రోడ్డు ప్రమాదంలో న్యాయవాధి నర్సింహారెడ్డి దంపతులు దుర్మరణం చెందారన్న విషయాన్ని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలోని మర్చురీని సందర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పోస్టుమార్టం నిర్వహించేంత వరకు అక్కడే ఉండి అంబులెన్స్‌లో మృతదేహాలను స్వగ్రామానికి తరలించే వరకు అక్కడే ఉండి వెళ్లిపోయారు.

# నేడు డిసిసి విస్తృత స్థాయి సమావేశం

### పాల్గొననున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం నేడు ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపి కుందురూ రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, డిసిసిబి ఛైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, డిసిఎంఎస్ ఛైర్మెన్, కార్పోరేషన్ ఛైర్మెన్లు, మున్సిపల్ ఛైర్మెన్లు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులంతా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# సమగ్ర కుటుంబ సర్వేను ఏలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలి

నకిరేకల్ 01 ప్రభాతవార్త

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రం, శాలిగౌరారం మండలం వల్లాల, నకిరేకల్‌లలో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. సర్వే సందర్భంగా అన్ని ఇండ్లను కవర్ చేయాలని సరైన వివరాలను సేకరించాలని సర్వే నిర్వహించిన అనంతరం ఇళ్లకు స్టిక్కర్ అతికించాలని ఆమె ఆదేశించారు. ఎన్యుమరేటర్లు తప్పనిసరిగా ఎన్యుమరేటర్ మ్యాప్‌తో పాటు ఇండ్ల జాబితాను పూర్తి వివరాలను తమ దగ్గర ఉంచుకోవాలని ఏవైనా సందేహాలు తలెత్తితే వారికి కేటాయించిన సూపర్‌వైజర్లు లేదా మండలస్థాయి అధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్యుమరేటర్లు పూర్తి చేసిన ఫారాలను ఇళ్లకు అతికించిన స్టిక్కర్, ఇంట్లో జాబితా తదితర విషయాలను తనిఖీ చేశారు. కట్టంగూర్‌లో జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావుతో పాటు శాలిగౌరారం, నకిరేకల్‌లలో సంబంధిత అధికారులు ఉన్నారు.



# పంతంగి టోల్‌గేట్ వద్ద అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ తరలిస్తున్న ముఠా అరెస్టు





చౌటుప్పల్, నవంబర్ 1 ప్రభాతవార్త

నిషేదిత డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్ నుంచి విజయవాడ వైపు ఇద్దరు వ్యక్తులు డ్రగ్స్‌ను అక్రమంగా రవాణా చేసు_న్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఐ లక్ష్మయ్య పంతంగి టోల్‌గేట్ వద్ద మాటువేసి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ మారుతీ షిఫ్ట్ కారు జిజె 13 ఎన్ఎన్ 7078ను తనిఖీ చేయగా అందులో నిషేదిత డ్రగ్స్ లభించాయి. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా రాజస్థాన్‌కు చెందిన ఛైల్‌సింగ్(30), సుమార్‌సింగ్(28)లు హైద్రాబాద్‌లో తెలిసిన వ్యక్తుల నుంచి 102 గ్రాముల ఎండిఎంఎ, ఎన్‌డిపిఎస్ గ్రడ్స్‌ను కొనుగోలు చేసి విజయవాడలో విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.18 లక్షల విలువచేసే డ్రగ్స్, కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకుని పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ ఆధ్వర్యంలో కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## వివాహిత మహిళపై లైంగిక దాడి

-అవమానభారంతో క్రిమిసంహారక మందు సేవించిన మహిళ

-దాడి చేసిన నాయకునిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు

**వేములపల్లి, నవంబర్ I ప్రభాతవార్త** వివాహిత మహిళపై లైంగిక దాడి చేసిన ఒకరిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా సదరు మహిళ అవమానభారంతోక్రిమిసంహారక మందు తాగి అత్మాహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం లక్ష్మిదేవిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గంటా కృష్ణ గత నెల 21న అదే గ్రామానికిచెందిన ఓ ఎస్టీ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతలో అమె భర్త ఇంటికి రావడంతో కాంగ్రెస్ నాయకుడు పరారయ్యాడు. దీంతో మనస్థానికి గురైన సదరు మహిళ అదే రాత్రి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందును సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులుఅమెను సూర్యాపేటకు తరలించగా పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. దీంతో బాధిత మహిళమామ ఫిర్యాదు మేరకు వేములపల్లి పోలీసులు డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కాగా మహిళపై దాడి చేసినకృష్ణ సైతం క్రిమిసంహారక మందు సేవించి అత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం కృష్ణ కోలుకోగా బాధిత మహిళ పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వేములపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పొనుగోడు గ్రామానికి చెందిన గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(33)హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. దీపావలి పండుగను పురస్క రించుకొని మిర్యాలగూడ పట్టణంలోని అయన అత్తగారింటికి భార్య పిల్లలతో వచ్చాడు. వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో నివాస ముంటున్న తన అక్క ఇంటికి మిర్యాలగూడనుండి తన ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్లాడు. ఈ క్రమంలో శెట్టిపాలెం శివారులోని నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై గల లక్ష్మిగణపతి మిల్లు సమీపంలో మిర్యాలగూడ నుండి నల్లగొండ వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టిందన్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన శ్రీనివాస్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లుకేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుదాఘాతానికి గురై పాడిగేదెలు మృతి

బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త




బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామానికి చెందిన బింగి శ్రీశైలంకు చెందిన రెండు పాడి గేదెలు వ్యవసాయ పొలం వద్ద మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాత పడ్డాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల విలువచేసే పాడి గేదెల మృతి చెందడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి పరిహారం అందించాలని స్థానిక నాయకులు కోరారు.

## ఎడమకాల్వలో పడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల పరిధిలోని ఎడమకాల్వలో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందినట్లుమిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపారు. శుక్రవారం అయన తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామానికి చెందిన నారబోయిన హరికృష్ణ(36) ఈనెల 31న ఉద్యోగరీత్యా పెద్దదేవులపల్లిలోని రెడ్డీస్‌ల్యాబ్‌కు వెళ్లి రాకపోవడంతో కుటుంబ సభ్యులుపోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఎడమకాల్వపై మృతుని ద్విచక్రవాహనం, చెప్పులు గుర్తించారు. కాలువ వెంబడి గాలింపు చేపట్టగా నేరేడుచర్ల మండలం మేడారం వద్ద మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు హరికృష్ణ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ I ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సిఎం రేవంత్‌రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, దీన్ని నిరసిస్తూ నవంబర్ 4న నల్లగొండలోని జెఎస్ఎం గార్డెన్స్‌లో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయానలి ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి కోరారు. ఈ సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరౌతున్నారని, ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**మునగాల ప్రభాతవార్త:** కోదాడ పట్టణంలో నవంబర్ 3న జరిగే యాదవ్‌ల సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ సభ్యులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. యాదవ సంఘం సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు కృషి చేయాలని కోరారు. యాదవుల ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, జె.గోపి యాదవ్, ముంత కృష్ణ యాదవ్, కాంచాని కృష్ణమూర్తి యాదవ్, దాసరి మధు యాదవ్, గడ్డం వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

నేరేడుచర్ల నవంబర్ 1 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చింతచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారందిర్శించర్ల గ్రామానికి చెందిన ఊదర నాగరాజు (41) గ్రామంలోని దుబ్బులమీద ఉన ్న చింతచెట్టుకు చింతకాయలు కోయడం కోసం చెట్టుపైకి ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య హైమావతితోపాటు కూతురు మానస, కుమారుడు అనిల్ ఉన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన నాగరాజు భౌతికకాయాన్ని సిపిఐ, బిసి నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయనాయుడు, చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

-డ్రైవర్, ఓనర్‌లపై కేసు నమోదు



**రాజాపేట, నవంబర్ I ప్రభాతవార్త:** రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన పంబ నరేష్, అతని ట్రాక్టర్ డ్రైవర్ పీర్లపల్లి బాలరాజులు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ శుక్రవారం తెలిపారు. మల్లగూడెం - బేగంపేట గ్రామాల మధ్యలో బేగంపేట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు పోలీసు బృందంతో కలిసి ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు చెప్పారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి బావిలో పడి మృతి

కోదాడ ప్రభాతవార్త:

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామానికి చెందిన మల్లెల పాపారావు(29) మతిస్థిమితం బాగలేక గ్రామంలోని వ్యవసాయ బావిలో పడి ఆదివారం మృతి చెందినట్లు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. మృతునికి మతిస్థిమితం బాగా లేకపోవడంతో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నట్టు మృతుని తల్లిదండ్రులు తెలిపా రన్నారు. అప్పుడప్పుడు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ.. తాను చని పోతానని బెదిరిస్తుండేవాడని తెలిపారు. ఒకటి రెండు సందర్భాలలో ఇంటి నుండి చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి వచ్చేవాడన్నారు. ఈ క్రమంలో ఆదివారం బయటికి వెళ్లిన పాపారావు తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని కోసం వెతకగా గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మృతదేహం కనుగొన్నట్టు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్‌షాక్‌కు గురై పాడి ఆవు మృతి

రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :



విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి చెందిన ఘటన రాజాపేట మండల పరిధిలోని బేగంపేటలో చోటు చేసుకుంది. బేగంపేట గ్రామానికి చెందిన ఉస్టపు కిరణ్ వ్యవసాయ బావి వద్ద గురువారం విద్యుత్ వైర్‌కు తగిలి పాడి ఆవు మృతి చెందింది. ఆవు సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. పాడి ఆవు మృతితో తమ కుటుంబం కష్ట నష్టాలకు గురి కానున్నదని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

*నడిగూడెం,నవంబర్01,ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదును ఆ సంఘం జిల్లా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.భిక్షం మాట్లాడుతూ .. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపాల్సిందిగా డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.10వేల ప్రాథమిక, ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి బీఈడీ అర్హత ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతి గది, ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, దశాబ్ధకాలంగా పోరాటం చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, బకాయి పడ్డ పెండింగ్ బిల్లులను విడుదల



చేయాలని, ఐదు డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ పోస్టు భర్తీ కాకుండా ఉండడంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని, ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎం.బీ.మౌలానా, బడుగుల సైదులు, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమాలలో ఏఐటీయూసీది అలుపెరగని పోరాట చరిత్ర

*మునగాల ప్రభాతవార్త:*



స్వాతంత్ర పూర్వమే కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించి నాటి స్వాతంత్ర పోరాట ఉద్యమంలో ఏఐటీయూసీది అని, కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐటీయూసికే దక్కుతుందని, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో స్వాతంత్రం పూర్వమే 1920లో ఏర్పడిన ఈ కార్మిక సంఘానికి జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, మహా నాయకులు నాయకత్వం వహించారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేయటంలో భారతదేశంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈనెల 10న కోదాడలో జరిగే బీహార్ వలస కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహేష్, గురుస్వామి, కరుణాకర్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



**చిలుకూరు, నవంబర్ I ప్రభాతవార్త :** జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాను సారం చిలుకూరు మండలంలో ఈ నెల 3వ తేది నుండ నిర్వహించే టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని టిడిపి నాయకులు కొండా సోమయ్య కొరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు రూ, 100తో సభ్యాత్వాన్ని సభ్యత్వాన్ని పొంది రూ,500000ల ప్రమాద భీమాని ఉపయోగించుకోవాలన్నారు.మండలంలో అదిక సంఖ్యలో టిడిపి సభ్యత్వాన్ని తీసుకొని రాబోవు రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకరావాలని కొరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు నర్సయ్య, సాతులూరి గుర్వవయ్య, కొల్లు సత్యనారాయణ, మస్తాన్ తదితరులున్నారు.

## సమగ్ర కుటంభ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి



**చిలుకూరు, నవంబర్ I ప్రభాతవార్త :** సమగ్ర కుటంభ సర్వేను సమర్ద వంతంగా నిర్వహించాలని ఆర్డీవో సర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సమగ్ర కులంభ సర్వేలో భాగంగా ఇంటి నెంబర్ల పక్రీయను ఆయన పరిశీలించారు. ఆనంతరం ఆయనమాట్లాడుతూ నిబందనల ప్రకారం సర్వేను పూర్తి చేయాలని అన్నారు. ఇంటి నెంబర్ల ప్రకారం ప్రతి ఎన్యుమనేటరుకు 150 నుండి 175చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గిరిబాబు, ఎంపివో జగదీష్, ఆర్ఐలు సీతయ్య, శ్వేత, సెక్రేటరి షరీఫ్‌దీన్‌అంగన్‌వాడీ టిచర్లు పాల్గొన్నారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



**చిలుకూరు, నవంబర్ I ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామలలో దీపావళి వేడుకలను గురువారం ప్రజలు చిన్నా పెద్దా తెడాలేకుండా టాపాసులు కాల్చుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నారాయణపూరం, జాకకీ నగర్ గ్రామలలోని అమ్మ వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ప్రజలకు దీపావళి వూభాకాంక్షలు తెలిపారు. చేడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈపండుగను జరుపుకుంటారని అందరి ఇంటా సిరి సంపదలు బోగభాగ్యాలను ఆయురోగ్యాలు వెల్లి విరియాలని కొరారు. పాడి పంటలతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు .టిఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరిమర్శా : మండలంలోని సీత్లాతండ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దీరావత్ మంగమ్మ భర్త దీరావత్ సైదులు ఇటివల కాలంలో మృతి చెందగా వారి కుటంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి భట్టు శివాజీ నాయక్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు జానీమియా టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్రపర్యటనలో రైతులకు సూచనలు

**నడిగూడెం,నవంబర్01,ప్రభాతవార్త :** మండలంలోని రామాపురం గ్రామంలో తెగుళ్ళు సోకిన వరిపైర్లను శుక్రవారం కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య పరిశీలించారు. క్షేత్రపర్యటనలో రైతులకు తెగుళ్ళ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ఏఏ మందులు పిచికారి చేస్తే తెగుళ్ళ అదుపులోకి వస్తాయో వివరించారు. వాతావరణంలో మార్పు ఫలితంగా వరిపైర్లకు తెగుళ్ల ఆశిస్తున్నాయని అన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పిచ్చయ్య రైతులు పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## మంత్రి పిఏ నంటూ మహిళా ఉద్యోగికి లైగింక వేధింపులు

*కోదాడ ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన అంగన్‌వాడి సూపర్వైజర్‌కు ఓ వ్యక్తి జిల్లాకు సంబంధించిన ఒక మంత్రి పీఏని అని చెపుతూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్న విషయం పట్టణంలో చర్చా నియాంశంగా మారింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం తనకు ఓ వ్యక్తి కాల్ చేసి తాను ఒక మంత్రి పిఏనని మీ ఆఫీస్‌కి సంబంధించిన వివరాలు, సిబ్బంది వివరాలు కావాలని కోరగా, సదరు వ్యక్తి మాట్లాడిన మాటల విషయంలో సందేహం వచ్చినా సదరు సూపర్వైజర్ అసలు మీరెవరు అని అడ్డగా మీ డిపి ఫోటో ఎంతో అందంగా ఉందని, తనకు నచ్చారని అసభ్యకరంగా మాట్లాడినట్లు తెలిపారు. సంబంధిత నెంబర్‌కు కాల్ చేయగా ఆ వ్యక్తి నీవు అందంగా ఉండి నాకు నచ్చావ్ అందుకు ఇటువంటి మెసేజ్లు పెడుతున్న ఇటీవలే నేను జైలుకు వెళ్లి వచ్చానని, నువ్వు ఏమి చేయలేవు అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా అసభ్యకరంగా ప్రవర్తించి బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి ఎవరో తనకు తెలియదన్నారు. ఈ విషయానికి సంబంధించి వాయిస్ మెసేజ్ షోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో పట్టణంలో చర్చా నియాంశం మారింది. ఈ విషయమై కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్చలకు పాల్పడినవారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు

*నడిగూడెం,నవంబర్01,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబసభ్యులు, బంధువులు మిత్రులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. బాణాసంచా కాల్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు ఇండ్ల ముందు దీపాలను వెలిగించారు. జీవితాల్లో వెలుగులు ప్రసరింపజేయాలని భగవంతుడిని ప్రార్ధించారు. ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో దీపావళి ప్రాముఖ్యతను తెలియజేశారు. నడిగూడెం, రామాపురం, సిరిపురం, శ్రీరంగాపురం, వల్లాపురం తదితర గ్రామాలలో దీపావళి పర్వదిన వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దీపావళి శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

## వార్షికోత్సవ వేడుకలకు సాయిమందిరం ముస్తాబు



**నడిగూడెం,నవంబర్01,ప్రభాతవార్త :** భక్తుల విరాళాలతో నిర్మితమైన దినదినప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతూ భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్న నడిగూడెం శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. ఈ నెల 4న సోమవారం ఉదయం 4.30 గంటలకు బాబా వారికి మంగళ స్నానం, సుప్రభాత సేవా, కాగడ హారతి,విఘ్నేశ్వర పూజలతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం అవుతాయి. అఖండ సాయినామ సంకీర్తన 24 గంటలు నిర్వహిస్తారు. ఈ నెల 5న ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవ, కాగడ హారతి, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్ర నామపూజలు, ఆధ్యాత్మిక సందేశాలు, సాయి సత్సంగం, భజనలు, అన్నదాన కార్యక్రమాలు, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు. ఈ మేరకు నిర్వహకులు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని షిరిడి సాయి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు, రేపాల పురుషోత్తం, రమణారావు కోరారు.

# జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడడంతో పాటు బాధిత ప్రజలకు అండగా నిలవాలి

### సీనియర్ జర్నలలిస్టుల గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ, నవంబర్ 01, ప్రభాతవార్త:** ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడడంతో పాటు బాధిత ప్రజలకు అండగా నిలవాలని సీనియర్ జర్నలిస్టులు గార్లపాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్ అభిప్రాయపడ్డారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొన్నారు. ప్రధాన మీడియా, చిన్న పేపర్లు డెస్క్ జర్న లిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అందరికీ ప్రెస్‌క్లబ్ అండగా నిలవాలనీ వారు సూచించారు. ప్రస్తుత మీడియా అకాడమీ ఛైర్మన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నారని వారు తెలిపారు. పనిచేసే మీడియా సంస్థతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి సమన్యాయం అందిస్తామని, జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ మీడియా అకాడమీ సహకారంతో జర్నలిస్టులకు లబ్ది చేకూర్చేందుకు తమ వంతుగా ప్రయత్నం



చేస్తామని తెలిపారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ గార్లపాటి కృష్ణా రెడ్డి గౌరవ సలహాదారులుగా పి. ప్రభాకర్ రెడ్డి, పుప్పాల మట్టయ్య, (నవతెలంగాణ) చింతకింది గణేష్ (సాక్షి), డి. సత్యనారాయణ (సూర్య), రాతికింది అంజయ్య (మన తెలంగాణ), పసుపులేటి కిరణ్ (ఆంధ్రప్రభ), ఎం. యాదగిరి (సూర్య), వెంకటేశ్వర్లు (న్యాయంకావాలి), విజయ్ (సత్య), సాదత్ ఆలీ (నవతెలంగాణ), మామిడి దుర్గాప్రసాద్ (సిటీ కేబుల్), సోమ చంద్రశేఖర్ (మనసాక్షి), జూబేర్ అహ్మద్ (సాహాఫియే ఈ దెక్కన్), శేకరాజుపల్లి వీరస్వామి (వార్త), అధ్యక్షులు గా ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి (10 టివి), జనరల్ సెక్రెటరీగా వంగాల శ్రీనివాస్‌రెడ్డి (సాక్షి), కోశాధికారిగా గుండాల యాదగిరి (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కట్టా సుధాకర్ (ఈనాడు) (ఎలక్ట్రానిక్ మీడియా), విజయభాస్కర్ (యన్.టివి), జెల్లా యాదయ్య (ప్రజాపక్షం), అశ్వక్ అహ్మద్ (ది ఇత్తేమాద్), ఏ.మదనాచారి (జనవార్త), సయ్యద్ జాకిర్ అలీ (నమస్తే తెలంగాణ), సంయుక్త కార్యదర్శులుగా నత్తి ఉపేందర్ కుమార్ (టీవీ 5), బజరంగ్ ప్రసాద్ (సాక్షి, మీసాల శ్రీనివాస్ (సాక్షి), కోమటిరెడ్డి రవీందర్ (నవతెలంగాణ) మహ్మద్ సయ్యద్ (మనం), పి. రామకృష్ణ (అక్షరకలం), కార్యదర్శిగా (మహిళ) : మంజుల (డిడిన్యూస్), కార్యదర్శి (కల్చరల్)గా జూలకంటి అశోక్ రెడ్డి (టీవీ 5) లింగయ్య (ఆంధ్రప్రభ), కార్యదర్శి (పబ్లిసిటి)గా వరకాంతం కిరణ్ రెడ్డి (ఐన్యూస్), ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా, జాజుల కృష్ణ (వార్త), ఎల్.సత్యనారాయణ (వెలుగు), కనకయ్య (మనతెలంగాణ), ఎన్. మల్లేష్ (తెలంగాణ సంకల్పం), డి. ప్రేమ్ కుమార్ (ప్రజాపక్షం),పి. రమేష్ (నమస్తే తెలంగాణ), ఎం. హరిప్రసాద్ (రాజ్‌న్యూస్), పి. అశోక్ కుమార్ (అక్షర అన్వేషణ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నీలగిరి ఐఎంఏకు బెస్ట్ కమ్యూనిటీ సర్వీసెస్ అవార్డు

### హర్షం వ్యక్తం చేస్తున్న నీలగిరి డాక్టర్లు

**నల్లగొండ, నవంబర్ 01, ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున సమాజానికి అన్ని రంగాల్లో అందించిన సేవలకు నీలగిరి ఐఎంఏకు బెస్ట్ కమ్యూనిటీ సర్వీసెస్ దక్కింది. ఈ అవార్డును గురువారం హైదరాబాద్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనములో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ భాను శాలి చేతుల మీదుగా నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితరాణి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అందుకున్నారు. ఈ సంవత్సరంలో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో జిల్లాలో 10 రక్తదాన శిబిరాలు, 10 మెడికల్ క్యాంపులు, 14 జతల కార్నియా కలెక్షన్స్ చేసి దాదాపు 28 మందికి చూపు అందిచడంలో భాగస్వాములు భాగస్వాములయ్యారు. అవేర్నెస్ కార్యక్రమాలతో శిశుగృహంనకు సానిటరీ పాడ్స్, బ్లాంకెట్స్, గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుకుంటున్న బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. సాంప్రదాయ పద్ధతిలో డాక్టర్లు అందరినీ ఒక వేదిక మీదికి తీసుకొచ్చి అనునిత్యం కుటుంబాలకు దూరంగా ఉంటున్నటువంటి డాక్టర్లకు ఉల్లాసంగా ఉత్సాహంగా విరామం కోసం ఒక ప్రత్యేకమైన టూర్‌ని ఏర్పాటు చేశారు. నేషనల్ ఐఎంఏ పిలుపుమేరకు (పల్లెకు పోదాం పదండి) కార్యక్రమం ద్వారా ఇరుగంటిపల్లి అనే గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజలకు రకాలుగా తోడ్పడి సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. నీలగిరి బ్రాంచ్‌కి ఈ అవార్డు దక్కడం వల్ల పలువురు డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు




డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి బీదవారికి సేవలందించడం సహాయపడటం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డు రావడం మరింత బాధ్యత పెరిగిందని ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఇంకా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు, ఐఎంఏ రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ రవీందర్ రెడ్డి, నేషనల్ ఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ సురేష్, డాక్టర్ విజయచంద్ర రెడ్డి, డాక్టర్ బాలరాజ్, డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ విజయరావు, డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్, డాక్టర్ సంజయ్ సింగ్ యాదవ్, డాక్టర్ దెయ్యాల శ్రీను, డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

# ప్రయాణీకులకు శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త*




ఆర్‌టిసి ప్రయాణీకులు ఎల్లవేళలా సంస్థకు అండగా నిలుస్తూ సురక్షితంగా తమ తమ గమ్యాలకు చేరుకుని కుటుంబాలతో సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని నార్కట్‌పల్లి ఆర్‌టిసి బస్ స్టేషన్ మేనేజర్ ఎం.వి.చారి కోరుకున్నారు.గురువారం స్థానిక బస్టాండ్‌లో పూల రంగవల్లులతో దీపాలను ఏర్పాటు చేసి సిబ్బందికి ప్రయాణీకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కంట్రోలర్స్ కెజశ్రీనివాసులు, పి.బి.చారి, కండక్టర్లు సమత మరియు ప్రయాణీకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*చిట్యాల రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. సంబంధిత పత్రాలతో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వద్ద సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 53,500 చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును గురువారం స్థానిక నాయకులు లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సీనియర్ నాయకుడు పల్లపు బుద్దుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్థన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, మేడబోయిన శ్రీనివాస్, కురుపటి లింగయ్య, మర్రి శ్రీకాంత్, రూపని భిక్షం, మర్రి అశోక్, మందుగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్



**చిట్యాల రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశానికి సేవలు చిరస్మరణీయమని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో మాజీ ప్రధాన మంత్రి దివంగత ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం గరీభి హఠావో నినాదం తీసుకువచ్చారని తన హయాంలో రాభరణాలు రద్దుచేశారని, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తు చేశారు. నేటి సమాజానికి ఇందిరా గాంధీ ఆదర్శ ప్రాయంగా నిలుస్తారని చెప్పారు. అనేక ప్రజాహిత కార్యక్రమాలు, పథకాలు అమలు చేసి అందరి మనస్సులో స్థానం సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, బండ అంజయ్య, బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, బండ లింగస్వామి, దోర్నాల రామచంద్రయ్య, కామాటి లింగయ్య, కుంభం భాషయ్య, రాచకొండ శ్రీనివాస్, అన్నెబోయిన రమేష్, కిష్టయ్య, బుస్సు శ్రీనివాస్, అంబాల ప్రవీణ్, రెడపాక రాములు, రెడపాక యాదయ్య, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, జోగు రామకృష్ణ, బడే రవి, కాసర్ల రాజు, బొడిగె రామకృష్ణ, రాచకొండ సత్తయ్య, జిల్లా వెంకటేష్, జవాజి శేఖర్, కురుమతి లింగస్వామి, మస్కు శంకరయ్య, దోర్నాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేను తప్పులు లేకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**కట్టంగూర్,నవంబర్ 1,ప్రభాతవార్త** సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె కట్టంగూరు మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సర్వే సందర్భంగా అన్ని ఇండ్లను కవర్ చేయాలని,సరైన వివరాలను సేకరించాలని, సర్వే నిర్వహించిన అనంతరం ఇళ్లకు స్టికర్ అతికించాలని ఆమె ఆదేశించారు. ఎన్యుమరేటర్లు తప్పనిసరిగా ఎన్యుమరేటర్ మ్యాపుతోపాటు, ఇండ్ల జాబితాను,పూర్తి వివరాలను తమ దగ్గర ఉంచుకోవాలని,ఏవైనా సందేహాలు తలెత్తితే వారికి కేటాయించిన సూపర్వైజర్లు లేదా మండల స్థాయి అధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్యుమరేటర్లు పూర్తిచేసిన ఫారాలను,ఇళ్ళకు అతికించిన స్టిక్కర్,ఇంట్లో జాబితా తదితర విషయాలను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు,మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్,మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి,డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య,ఎంఆర్ఐ సిరిగిరి కుమార్‌రెడ్డి,కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్,బిల్‌కలెక్టర్ చిత్తలూరి జానకిరాములు,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా ప్రభుత్వ అధికారుల సర్వే కార్యక్రమాలు

మర్రిగూడ,1నవంబర్,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసూనత ప్రభుత్వ ఆశయాలను తుంగలో తొక్కి మండల సంబంధిత అధికారులు సర్వే చేయడంలో మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు.హైకోర్టు ఆదేశాలను పక్కదోవన పట్టిస్తూ బిసి కుల గణన,అదేవిదంగా ఇతరత్రా సర్వే చేయడంలో విధి నిర్వహణలో భాగంగా అధికారులు ఒక వైపు జాప్యం చేస్తూ మరోవైపు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందజేయాల్సిన సమాచారాన్ని పత్రికల ద్వారాగానీ, పత్రికా విలేకరుల ద్వారా గాని ఇటీవల నిర్వహించిన తమ శిక్షణ శిబిరంలో జరుగుతున్న కార్యక్రమాలను గోప్యంగా ఉంచారు. మండల అభివృద్ధి ప్రగతి పథాన్ని ఆమడ దూరంలో ప్రజలకు చేర వేయకుండా పత్రికా విలేకరుల విషయంలో గోప్యంగా ఉంచారని ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అభివృద్ధి అధికారుల సమక్షంలో కనీసం 20 నుంచి 25 శాఖలకు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం .ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో కనీసం మండలంలోని ఏ ఒక్క విలేకరులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోగా నిర్లక్ష్యధోరణిలో వ్యవహించారు.పైగా సాయంత్రం పూర్తి సమాచారం అందజేయకుండా రెండు మూడు వ్యాఖ్యాలలో అసంపూర్తిగా సమాచారం అందజేయడంతో విలేకరులు పూర్తి సమాచారాన్ని ప్రజలకు ఏ విదంగా అందజేయాలని సంధిగ్ధంలో పడిపోయారు.ఏదిఏమైనా సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అధికారులు ప్రజలకు చేరవేయాల్సిన సమాచారాన్ని అందించడంలో మొక్కుబడిగా వ్యవహరిస్తూ గోప్యంగా ఉంచుతూ,నిర్లక్ష్య ధోరణిలో విధినిర్వహణలు,జాప్యం చేస్తూ ఉన్న అధికారులు వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మర్రిగూడ మండల ప్రజలు పార్టీలకతీతంగా నాయకులు పలువురు కోరుతున్నారు.గత రెండు మూడు రోజుల క్రితం మండల స్పెషల్ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరంలో పాల్గొన్న మూడొంతులకు పైగా అధికారులు ,అనధికారులు విధి నిర్వహణలో పూర్తి స్థాయిలో సమయ పాలన పాటించకుండా హాజరు కాకపోవడం మండలంలోని ఆయా గ్రామాలనుండి వినిపిస్తున్న ఆరోపణల కొసమెరుపు.




## కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణ గౌడ్ నియామకం

చండూరు,1నవంబర్,(ప్రభాతవార్త):




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షునిగా నల్ల సత్యనారాయణ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని గాంధీభవన్‌లో సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షునిగా నియమించిన జితేందర్‌కు,అదేవిదంగా తన నియామకానికి సహకరించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్ర ప్రసాద్‌లతోపాటు సభ్యులకు,కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.స్థానిక మండల కేంద్రంలో హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన మహ నీయురాలు, భారతదేశపు తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## గండ్రాంపల్లి అయ్యప్ప స్వాముల నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, నవంబర్ 1, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి మాలా ధారుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బంగారు రుద్రముఖాచారి, అధ్యక్షుడిగా గరిసె నర్సింహ, ఉపాధ్యక్షుడిగా దోర్నాల సంజీవ, కోశాధికారిగా పగిల్ల భిక్షం, ప్రధాన కార్యదర్శిగా గోదాసు శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బత్తుల వెంకటేశ్, కార్యదర్శులుగా పగిల్ల శేఖర్, రెడపాక చంద్రశేఖర్, కొయగూర సాయి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా దోర్నాల శివ, కార్యవర్గ సభ్యులుగా దాచేపల్లి రమేష్, పిల్లి విజయ్ కుమార్, అనుముల సాయినాథ్ కుమార్, రెడపాక కిషోర్ కుమార్, పంతంగి వసంత్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయగూర లింగస్వామి, అనంతుల నరసింహ, రాగిచెడు రాములు, బొడిగె రామస్వామి, జోగు అశోక్, ఆకుల మహేష్, పంతంగి ప్రణయ్, జవాజి సాయి, అయితగోని నవీన్, పంతంగి పవన్, పాపని సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం

నార్కట్‌పల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి అమావాస్యకు జరుగు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపను పొందేందుకు వివిధ ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనడం ఇక్కడి క్షేత్ర వైశిష్ట్యం.కాగా తండోప తండాలుగా తరలి వచ్చే భక్తుల ఆకలిని తీర్చడానికి తమ శక్తి తమేరకు ప్రయత్నిస్తున్నారు శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం నిర్వాహకులు దాతల సహకారంతో క్షేత్రానికి వచ్చే ఆర్యవైశ్యులతో పాటు ప్రతి భక్తుని కోసం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తుల ఆకలిని తీర్చేందుకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు కడుపునిండా ఆహారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు నిర్వాహకులు రంగ శేఖర్,మీలా సోమయ్య.కార్యక్రమంలో ఆశ్రమం వాసులు, దాతలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు నలుగురు విద్యార్థులు ఎంపిక



**చింతపల్లి,|నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలంనుండి నలుగురు విద్యార్థులు అండర్ 19ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. హాలియా పట్టణ కేంద్రంలోని శ్లోక స్కూల్‌లో అండర్ 19 బాల బాలికల ఎంపిక ప్రక్రియ అట్టహాసంగా ముగిసింది.ఈ ఎంపిక ప్రక్రియలో జెడ్పీ హెచ్‌ఎస్ కుర్మేడు పాఠశాల నుండి మల్లిక, ఆలుకా జైహింద్‌రెడ్డి కాలేజీ నుండి జె.లక్ష్మణ్, బ్రాహ్మణ్ ,సంపత్‌లు ఎంపికయ్యారని ఎస్‌జిఎఫ్ అండర్ 19 జిల్లా సెక్రటరీ ఇందిర తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్, కుర్మేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,గ్రామస్తు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

మర్రిగూడ,1నవంబర్,(ప్రభాతవార్త):

జిల్లా బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రం లోని వారి నివాసంలో శ్రీనివాస్‌ను పరామర్శించారు.ఈ కార్య క్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, ఎలమంద, మండల అధ్యక్షులు రాజేందర్‌నాయక్, జిల్లా నాయకులు గ్యార గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినేపల్లి శ్రీనివాస్‌రావు, జిల్లా ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి, సిలువేరు వెంకటేష్,కుక్కల వెంకటేష్, నూకల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుంభం రాములు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,1నవంబర్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండల కుర్మేడు గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు గౌడ్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.ఆయన వెంట మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాజీ ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్,పులిరాజ్, మహేష్,తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

మర్రిగూడ,1నవంబర్,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ వర్ధంతిని మాజీ ఎంపిపి వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హరిత విప్లవం,పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారతదేశపు మొదటి మహిళా ప్రధాని ,భారత రత్న ఇందిరాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ కాంగ్రెస్ నాయకులు మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మహేశ్వరం సతీష్,బండ యాదయ్య,కుక్కడపు ముత్యాలుగౌడ్,పంతంగి సుధాకర్, గొట్టిముక్కల ప్రకాష్,ఐద రాములు, పల్ల మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షుడు పునుగోటి శేఖర్,పగడాల పెద్ద అంజయ్య,పగడాల చిన్న అంజయ్య,పగడాల లింగయ్య, పగడాల యాదయ్య, పగడాల బుచ్చయ్య, ఎండి సర్వద్దీన్, ఎండి షరీఫ్, ఎండి షాప్,ఎడ్ల ముత్తయ్య,యాచారం శేషగిరి,ఒంపు యాదయ్య,గ్యార యాదయ్య,గడాల శ్రీరాములు,కావలి శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, నవంబర్ । ప్రభాతవార్త**



మండలంలోని షాపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఇటీవలి మృతి చెందిన మాగి రాములు కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అనుచరులు, మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్.వారి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి

*చిట్యాల రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*

అధికారుల నిర్లక్ష్యం కారణంగా అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ గత 15రోజుల క్రితం రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాలకు తీసుకొచ్చి ఎండబెట్టినా మ్యాచర్ ఉన్నా దిగుమతి చేసుకోవడం లేదనే సాకుతో తూకం వేయకపోవడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట బుగ్గిపాలయ్యేందుకు కారణమైన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హంగు, ఆర్భాటాలతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రోజులు గడుస్తున్న ప్రభుత్వం ధాన్యం ఎందుకు



కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కష్టపడి పంట చేతికి వచ్చినంక ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కష్టపడి పంట చేతికి వచ్చినంక ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోయారని ధీపావళి పండుగ రోజున రైతు ఇంట్లో చీకట్లు కమ్ముకున్నాయని ఆదేవన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, రైతులు జిట్ట మల్లేష్, గంజి భాస్కర్, రాచకొండ మల్లయ్య, జోగు సత్తయ్య, ఆకుల సుగుణమ్మ, రాచకొండ పద్మ, బుస్సు విజయ్ , బుస్సు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

### గ్లిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్



**చిట్యాల రూరల్, నవంబర్ l, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారంతా సమాజ శ్రేయస్సు కు పాటుపడాలని గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రం (గ్లిక్) వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అన్నారు. ఇటీవల నిర్వహించిన డిఎస్సిలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ ఆరీఫ్, గోపగోని శ్రీనివాస్, జమాల్ పురి రామోజీ, గాదరి స్వప్న, కుంభం రజిత, గోపగోని స్వప్న, గోపగోని ఉజ్వల ఏడుగురు యువతీయువకులను గురువారం ఆయన గ్రాంథాలయ కమిటి సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మిదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందన ఏడుగురు అభ్యర్థులు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వ కారణమన్నారు. భవిష్యత్తులో గ్రంథాలయ సేవలు మరింత విస్తృత పరిచి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రంథాలయ సభ్యుడు హెచ్ఎం గరిషె అంజయ్య మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు తమ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థులకు ఆటపాటలతో ఆకట్టుకునేలా విద్యనందించాలని సూచించారు. నూతన ఉపాధ్యాయుడు గోపగోని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయంలోనే డిఎస్సి కి సన్నద్ధమై ఉద్యోగం సాధించానని, ఉద్యోగ సాధనకు గ్రంథాలయం ఎంతగానో దోహదం చేసిందని, అందుకు సహకరించిన నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఉపాధ్యాయురాలు గాదరి స్వప్న మాట్లాడుతూ ఉద్యోగాన్ని సాధించడంలో గ్రంథాలయమే ప్రధాన భూమిక అన్నారు. గ్రంథాలయానికి వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఆమె విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపక సభ్యులు వెల్లంకి లక్ష్మణాచారి, గ్రామస్తులు గోపగోని నర్సింహ, కుంభం భాషయ్య, గాదరి విష్ణు, బాజ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్ధిని చదువుకు అండగా కోమటిరెడ్డి

*నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన యాస మధుసుధన్ రెడ్డి కాంట్రాక్ట లేబర్‌గా పట్టణంలోని ఓసిటిఎల్ కంపెనీలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందారు. నిరుపేద కుటుంబం నేపథ్యంలో వారికి కనీసం ఇల్లు కూడా లేని స్థితి ఉన్నప్పటికీ ఆయన కూతురు ఓంతో కష్టపడి మంచి చదువుతో నల్లగొండలోని గౌతమి కళాశాలనుండి ఫస్ట్ ర్యాంకుతో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. డాక్టర్ కావాలన్న తన ఆశయాన్ని తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాస తితిక్ష ఉన్నత చదువుకోసం తక్షణ సాయంగా రూ.1.5 లక్షలు ఆమె కుటుంబానికి అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో అమ్మాయి చదువుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి



శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యానాల రాంరెడ్డి, మేముల నర్సింహ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తితిక్ష ఉన్నత చదువుకు సహకారం అందించడానికి సహకరించిన కోమటి రెడ్డికి నార్కట్‌పల్లి పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన

### ఘనంగా అమావాస్య జాతర

**నార్కట్‌పల్లి, నవంబర్ l ప్రభాతవార్త** తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రాముఖ్యత గల అమావాస్య జాతర సందర్భంగా శుక్రవారం స్వామి వారి సన్నిధిలో ఆలయ మహామండపంలో స్వామి అమ్మవార్ల విగ్రహాలకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రదానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామి వారి సన్నిధిలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరక చతుర్దశి, అమావాస్య, కార్తీక మాసం ఆరంభం కానున్న నేపథ్యంలో పాఠశాలల సెలవులు కలిసి రావడంతో చెర్వుగట్టుకు వేలమంది భక్తులు తరలి వచ్చారు. హరనామస్మరణతో చెర్వుగట్టు ప్రాంతమంతా మార్మోగింది. ఆధ్యాత్మిక వాతావరణంలో అడుగడుగునా త్రినేత్రుని నామస్మరణతో భక్తులు పులకించారు. హరుని అభిషేకములు, నారాయణుని సత్యనారాయణ స్వామి వ్రతములు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అమావాస్య రోజు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల అనేక మానసిక రుగ్మతలు తొలిగిపోవడంతో పాటు ఆరోగ్యపరంగా కూడా మంచి జరుగుతుందని భక్తుల నమ్మిక. కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అశేష భక్తజనం పాల్గొన్నారు.






# ప్రజలు సుఖశాంతులతో తులతూగాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు లక్ష్మీ అనుగ్రహంతో కలకాలం సుఖ శాంతులతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుణ్ణి ప్రార్థించానని సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ కుమార్ అన్నారు. గురువారం దీపావళి సందర్భంగా నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్, మునుగోడు మాజి శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి మాజి శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*కేతేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన బొబ్బిలి నర్సింహరెడ్డి సరోజిని దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సమస్త కుటుంబ సర్వేకు సహకరించాలి

### తహశీల్దార్ క్రిష్ణ నాయక్



**చిట్యాల రూరల్, నవంబర్ l, ప్రభాతవార్త:** ఈనెల 6వ తేది నుండి పదమూడు రోజుల పాటు గ్రామాల్లో చేపట్టనున్న సమస్త కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) కు ప్రజలంతా సహకరించాలని చిట్యాల తహశీల్దార్ క్రిష్ణనాయక్ కోరారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం నుండి ప్రారంభమైన ఇండ్ల గుర్తింపు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మూడు రోజుల పాటు గ్రామాలలో ఇండ్ల గుర్తింపు చేపట్టిన అనంతరం పూర్తిస్థాయి సర్వేను చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాలలో 90మంది ఎన్యూమరేటర్లు, 09 మందిని పర్యవేక్షులుగా మండల స్థాయి అధికారులను నియమించినట్లు ఆయన వివరించారు.

# డీఎస్పీ శ్రీధర్ రెడ్డికి కేంద్ర హోం మంత్రి దక్షత పతకం

కోదాడ ప్రభాతవార్త:

జాతీయ సమైక్యత దినోత్సవం(సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి) సందర్భంగా గురువారం కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, నేర పరిశోధనలో అత్యున్నతమైన ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా కోదాడ డిఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డికి 2024 సంవత్సరానికి కేంద్ర హోమ్ మంత్రి దక్షత పతకాన్ని ప్రకటించడం జరిగింది. 1998 నవంబర్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన మామిళ్ల శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో, రాచకొండ కమిషనరేట్, ప్రత్యేక నిఘా విభాగంలో పనిచేసారు. ప్రతిష్ఠాత్మకమైన ఐక్య రాజ్య సమితి శాంతి పరిరక్షణ దళానికి దేశం తరుపున ఎంపికైన 2016-17లో హైతీ దేశంలో పోలీస్ ఆపరేషన్స్ ప్లానింగ్ అధికారిగా పని చేసారు. సంచలనాత్మక హాజీపూర్ కేసులో ముగ్గురు మైనర్ బాలికల అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని తన సాంకేతికత నైపుణ్యాన్ని ఉపయోగించి స్వల్పకాలంలోనే అరెస్ట్ చేయడంలో, అత్యంత కీలక పాత్ర పోషించటం జరిగింది. నర్సింహులగూడెం ఫ్యాక్షన్ హత్య కేసు, మరో మూడు హత్య, అనేక దోపిడీ, దొంగతనాల కేసుల ఛేదన, దర్యాప్తును తనదైన శైలిలో కృషి, పట్టుదలతో చేసి అనేక కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా విధులను నిర్వహిస్తూ, అనేక సందర్భాల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. 26 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్‌లో తన ప్రతిభ పాటవాలను గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు గతంలో కూడా పోలీస్ సేవ పతకాన్ని, తెలంగాణ రాష్ట్ర శౌర్య పతకాన్ని, ఉత్తమ సేవ పతకాన్ని, తెలంగాణ ముఖ్యమంత్రి సర్వోన్నత పతకాన్ని ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ బహుకరించడం జరిగింది. అంతేకాకుండా 2015లో పంజాబ్‌లో జరిగిన అఖిల భారత స్థాయి డ్యూటీ మీట్‌లో ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. 2017లో ఐక్య రాజ్య సమితి శాంతి పతకాన్ని సాధించడంతో పాటు రెండొందలకు పైగా రివార్డులు, అవార్డులు పొందారు. రాష్ట్ర డీజీపీ జితెందర్ ఐపీఎస్, శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్, జోనల్ ఐజీపీ సత్యనారాయణ ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వర్ రావు, ఇతర అధికారులు డిఎస్పీ శ్రీధర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.



# లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన బీర్లకు ఘన స్వాగతం

రాజాపేట,నవంబర్ 1 ప్రభాతవార్త :

లండన్ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గురువారం హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రాజాపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్, భాను, ప్రకాష్‌గౌడ్, రామ్‌రెడ్డి, బల్ల మహేష్, గోలి ఉదయ్‌కిరణ్ నాయకులు స్వాగతం పలికారు.

# కాల్వపల్లిలో కుల గణన సర్వే

## -డిపిఓ ఆకస్మిక తనిఖీ

రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో కొనసాగుతున్న కుల గణన



సర్వేను శుక్రవారం డిపిఒ, రాజాపేట మండల ప్రత్యేక అధికారిణి సునంద ఆకస్మికంగా సదర్శించారు. సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిషన్, రాజాపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజ నరేష్, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌లో త్వరలో అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు : ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా

బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త

బీబీనగర్ ఎయిమ్స్‌లో భవనాలు నిర్మాణాలు పూర్తి చేసుకుని త్వరలోనే అన్ని విభాగాల్లో అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తెలిపారు. శుక్రవారం ఆయన ఎయిమ్స్‌లో విలేకర్లతో మాట్లాడుతూ భవనాలు పూర్తి కాకపోవడంతో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించలేకపోయామన్నారు. అంచలంచెలుగా భవనాలు పూర్తి చేసుకుంటూ వైద్య సేవలను మరింత మెరుగు పర్చడం జరురగుందన్నారు. త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలతో పాటు అత్యవసర సేవలు కూడా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మంచి బోధన, రోగులకు మంచి వైద్య సేవలు అందించడంతో పాటు పరిశోధనపై ఎయిమ్స్ బృందం ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు. బ్రెయిన్ ఫీవర్, డెంగ్యూ, వ్యాక్సిన్‌పై రీసెర్చ్ చేస్తుననట్లు తెలిపారు. క్యాన్సర్ రోగులకు కావాల్సిన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ట్యూమర్ తొలగింపు, కీమోథెరపీతో పాటు త్వరలోనే రేడియాలజీ చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న కాలంఓ 40 వైద్య విభాగాలను అభివృద్ధి పరచుకుంటూ సేవలందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి రోజు సుమారు 2 వేలకు పైగా రోగులకు ఓపి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో కోవిడ్ ఇబ్బందులను ఎదుర్కొంటూ బీబీనగర్ ఆసుపత్రి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రోజు రోజుకు వైద్య సేవలను మెరుగుపర్చుకుంటూ సేవలందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి పిహెచ్డిఇ కోర్సు, ఎంసిహెచ్ కోర్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో త్వరలోనే ఇంటర్నేషనల్ వ్యాక్సిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎయిమ్స్ కమ్యూనిటి రేడియో ఏర్పాటుకు అనుమతులు లభించినట్లు తెలిపారు. ఎయిమ్స్ సమీపంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెండు అండర్ పాస్‌లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంను కోరినట్లు తెలిపారు. అండర్ పాస్‌ల ఏర్పాటుతో ఎయిమ్స్‌కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటుందని తెలిపారు. బీబీనగర్‌లోని రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించి ఎయిమ్స్ వరకు రైల్వే స్టేషన్ పరిధిని పెంచడంతో ఎయిమ్స్‌కు వచ్చే రోగులకు వైద్య విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కగులుతాయని కేంద్ర ప్రభుత్వాన్ని కోడం జరిగిందన్నారు. దీంతో ఎయిమ్స్ సమీపంలో ఎంఎంటిఎస్ రైలు నిలిపేందుకు అనువుగా ఉంటుందని తెలిపారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో అందుతున్న, అందిస్తున్న వైద్య సేవలపై త్వరలోనే జర్నలిస్టులకు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



# బొబ్బలి దంపతులకు నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కేతేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో మరణించిన సీనియర్ న్యాయవాది కీ.శే. బొబ్బలి నరసింహరెడ్డి, సతీమణి కి.శే. బొబ్బలి సరోజా రెడ్డి మరణించడంతో శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, అడ్వకేట్లు, వివిధ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



# రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

## -అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:

రైతులు ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి రైతులకు భరోసా నిచ్చారు. శుక్రవారం ఆయన వలిగొండ పట్టణంలోని మిల్లర్లతో సమావేశం అయిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆందోళణ చెందవద్దు మిల్లర్లతో మాట్లాడడం జరిగింది. రైతులు మాత్రం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరిన, ఎండిన, నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్లకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. వరికోత యంత్రాల వారు పోలు, చెత్త రాకుండా వచ్చే విధంగా యాంత్రాలను సరి చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచి ంచారు. దీపావళి పండుగ సందర్భంగా కొనుగోలు కొంత ఆలస్యం అయ్యాయి. సోమవారం నుండి వేగవంతం చేస్తాం అని అన్నారు.



# నేడు డిసిసి విస్తృత స్థాయి సమావేశం

## పాల్గొననున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

నల్లగొండ, నవంబర్ 01, ప్రభాతవార్త:

జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, డిసిసిబి చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ చైర్మ న్లు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మా జీ జడ్పిటీసీలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులంతా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దీపావళి పండుగ వేళ వలిగొండలో విషాధం

## -చేపల వేటకు వెళ్ళి ఇద్దరు మృతి
## -శోకసంద్రంలో వలిగొండ పట్టణం

వలిగొండ ప్రభాతవార్త:

దీపావళి పండుగ వేళ వలిగొండలో విషాధం చోటుచేసుకుంది. గురువారం స్థానిక మూసీ నదిలో గాలం చేపలకు వెళ్లిన ముగ్గురు పిల్లలు ప్రమాదవశాత్తు వరదనీటిలో మునిగి ఇద్దరు గల్లంతు కాగా ఒక్కరు మృత దేహం లభ్యమైంది. మరో బాలుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. వివరాలు.. స్థానిక త్రిశక్తి దేవాలయం ప్రక్కన జంగాల కాలనీలో నివాసం ఉంటున్న ఒక కుటుంబానికి చెందిన ముగ్గరి అన్నదమ్ముల కొడుకులు గాలం చాపలకు వెల్లి ఇద్దరు మృతిచెందారు.

కల్లెం స్వామి సువర్ణ దంపతులకు 3 బిడ్డలు, ఒక్క కుమారుడు కిరణ్ చాపల వేటకు వెళ్లి నీట మునిగి మృతి చెందగా తల్లి దండ్రుల అక్క చెల్లెండ్ల రోధనలు మిన్నంటాయి.అదిచూసిన ప్రతివారిని కంట తడి పెట్టించారు. కల్లెం దశరత, అలివేలు దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. పెద్దకుమారుడు జీవన్ వరదలో కొట్టుక పోయి ఆచూకి దోరకకపోవడంతో తల్లిదండ్రుల రోదనలు మినంటాయి. కాలనీ యువకులు మూసిని గాలించసాగారు. కల్లెం సత్తయ్య పారిజాత దంపతులకు కుమారుడు వరుణ్ కూడా వారితో పాటు వెళ్లాడు. అతడు తెలిపిన వివరాలు ప్రకారం... కిరణ్ ముందుగా నీటిలో పడగా జీవన్ రక్షించేందుకు నీటిలో దూకగా నీటి ప్రవాహంలో ఇద్దరు నీట మునిగారని, వెంటనే పక్కనే ఉన్న కాలనీవాసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కిరణ్ మృత దేహాన్ని వెలికితీశారు. జీవన్ కోసం గాలిస్తునే ఉన్నారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ చేరుకొని తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా ఉన్నత అధికారులకు సమాచారం అందించారు. వెంటనే చౌటుప్పల్ ఏసీపీ పట్టోల మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందిని పిలిపించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మృతి చెందిన కిరణ్ మృత దేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి ఎన్‌డీఆర్ఎఫ్(నేషనల్ డిసాస్టర్ రెస్‌బాన్స్ ఫోర్స్) బృందాన్ని రంగంలోకి దింపగా వారు గాలింపును ముమ్మరం చేయగా జీవన్ మృత దేహం కాలనీ వాసికి దోరకడంతో మృత దేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ బృందం బయటకు తీశారు. స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుల తండ్రులు కల్లెం స్వామి, కల్లెం దశరతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

కిరణ్(10) స్థానిక పవిత్రత్మ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ తరగతి చదువుచున్నాడు. కిరణ్ మృతి చెందడంతో పాఠశాలలో కూడా విషాధచాయలు చోటు చేసుకున్నాయి. కిరణ్‌కు ముగ్గురు అక్క చెల్లెండ్లు ఉన్నారు. ముగ్గరి తోడ ఒక్కడు ఉన్నాడని తల్లిదండ్రులు ఆనందం నీటకలవడంతో వారి ఆశలు నిరాశలై శోకసముద్రంలో మునిగిపోయారు.

తల్లిదండ్రుల స్వామి సువర్ణ దంపతులు పాత ఇనుప సమాను బేరం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో వారి రోదనలు మిన్నంటాయి.

జీవన్(12) స్థానిక మోడల్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. మోడల్ స్కూల్స్ చదువుచున్న విద్యార్ధులు అతని ఆచూకి లభ్యం కావడంతో తోటి స్నేహితులు శోక సముద్రంలో మునిగారు. జీవన్‌కు ఒక తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. చేతికి అందోస్తున్న కొడుకు గంగపాలు కావడంతో వారి రోదనలు పలువురిని కంట తడి పెట్టించాయి.

జీవన్ ఆచూకి లభ్యం అయ్యేంత వరకు స్థానిక ఎస్ఐ యుగేందర్ గౌడ్ రాత్రింభవలు తమ సిబ్బందితో అదనపు భలగాల వెంట ఉండి గాలింపు చర్యలు చేపట్టడంతో పలువురు ఆయనను అభినందించారు.

సంఘటన స్థలానికి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి చేరుకుని గాలింపు చర్యలు పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, రెవెన్యూ మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.











# రైతులను వేధిస్తే అధికారులను ఇంటికి పంపిస్తాం

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

మోత్కూర్ ప్రభాతవార్త:

వరి పత్తి పండించే రైతులు మార్కెట్‌కు వస్తే రైతులను వేధించినట్లు తమ దృష్టికి వస్తే సదర్ అధికారులను శోకాజులు జారీ చేసి ఇంటికి పంపిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఏం.హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం మోత్కూర్ ఎమ్మార్వో కార్యాలయాన్ని, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోత్కూర్ మార్కెట్ కార్యాలయంలో వరి ధాన్యం కుప్పలను ఆయన పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతు దేవరపల్లి విద్యాసాగర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కార్యాలయానికి వరి ధాన్యాలు తీసుకొస్తే ప్రైవేట్ కూడా మంచి ధరణిస్తున్నందున ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవచ్చని ఎద్దేవ చేసిండని రైతు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. స్పందించిన జిల్లా కలెక్టర్ రైతులకు వేధించిన ప్రైవేటు వ్యాపార ప్రోత్సహించినట్లు మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమనుకుంటే మార్క్ఫెడ్ అధికారులతో ధాన్యం కొనుగోలు చేయిస్తానని ఆయన హెచ్చరించారు. స్క్వాప్స్ వేయింగ్ స్కేలను ఇప్పిస్తే ధాన్యం పరిశీలించవచ్చుని ఏఈఓ గోపీనాధ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనిపోగా స్పందించిన జిల్లా కలెక్టర్ సీఈఓ వరలక్ష్మికి వాటిని వెంటనే తెప్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారుల తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో పిఎసిఎస్ తీరుపట్ల బస్తాలు ఇవ్వకపోవడం అమాలి వేధింపులు ఎక్కువయ్యాయని రైతులు ఆరోపించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు సీఈవో వరలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఏం.కృష్ణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి టి.గోపీనాధ్, సీఈవో వరలక్ష్మి, మార్కెట్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

మోత్కూర్ ప్రభాతవార్త:

శుక్రవారం మోత్కూర్ మండలంలోని రెండవ అంగన్వాడీ సెంటర్‌ను యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న స్టాక్ రిజస్టర్‌ను పరిశీలించారు. పోషకాహార





నాణ్యత నిలువలను పరిశీలించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రానికి ప్రతి ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు. బాల్య దశలోనే చిన్నారులకు సులభతరంగా అర్ధమయ్యే విధంగా విద్యను అందించాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్ధులను గురించి పౌష్టిక ఆహార అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోని బాలింతలకు, గర్భిణీలకు, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, కమిషనర్ ఎంపీడీవో నిరంజన్, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబసర్వేను పకడ్భందీగా అమలు చేయాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

మోత్కూర్ ప్రభాతవార్త:

సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి



కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏన్యూమరేషన్ బ్లాక్ 12 అంగడి బజార్‌లో శుక్రవారం సర్వే చేస్తున్న వివరాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా కుటుంబ యజమానుల వివరాలను సేకరించాలని తెలిపారు. అదేవిధంగా ఇంటిపై సర్వేకు సంబంధించి స్టిక్కర్‌ను అంటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పట్టణ కేంద్రంలోనే పీహెచ్‌సీని శుక్రవారం సందర్శించి రిజిస్టర్‌లు, ఆసుపత్రి పరిసరాలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందిని అభినందించారు. హాస్పిటల్ పరిసర పరిశుభ్రతపై వైద్య అధికారి ప్రవీణ్ కుమార్‌ను కలెక్టర్ సన్మానించారు. సీజనల్ వ్యాధులు దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న మందుల తీరును అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ బదిలీపై వెళ్ళగా రోగులు ఇబ్బంది పడుతున్నారని కలెక్టరన దృష్టికి వచ్చిన వెంటనే డిప్యూటీషన్‌పై మరో ల్యాబ్ టెక్నీషియన్ విధుల్లోకి చేరాలని ఆదేశించారు. అదేవిధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఎంపీడీవోకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ, ఎంపీడీవో శంకరయ్య, డీటీ సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష్మీనర్సింహాస్వామి కళ్యాణోత్సవం

**-ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంపి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ నవంబర్ 1 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో కృష్ణానది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి దేవస్థానం నంద శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సారధ్యంలో స్వాతి నక్షత్ర పూజలు వేద పండితులు మంత్రోచ్చారణతో స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారి ఆలయాన్ని అలంకరించి కళ్యాణం నిర్వహించారు. 726 సంవత్సరాల తర్వాత నిర్వహించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి కళ్యాణ మహోత్సవంలో నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఐఎఎస్ శరత్‌కుమార్‌దంపతులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. వేలాది మంది భక్తుల నడుమ



అంగరంగ వైభవంగా కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి: సర్నాల

*మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశంకల్పించాలని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. ఈ మేరకు పట్టభద్రులఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలిసి తమ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి అభ్యర్థిని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ బిసిలు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లోతమ వాని వినిపించి రాజ్యాధికార సాధనే లక్ష్యంగా అడుగులు వేయాలనే లక్ష్యానికి అనుగుణంగా అణచివేతకు గురవుతున్న బిసిలనుచట్టసభల్లోకి పంపేందుకు అందరూ ఏకతాటిపైన నిలవాలన్నారు. బహుజన వర్గాలు చైతన్యవంతులై,



బహుజన ఉపాధ్యాయులందరూసంఘటితంగా తమ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిపాటి కోటయ్యయాదవ్,అర్వ అశోక్‌యాదవ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులుయాదవ్, షేక్, ఉస్మాన్, నడ్డి శివకృష్ణయాదవ్‌లున్నారు.

## సంక్షేమశాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టరన ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సి న అవసరమైన రిజర్వేషన్ల దమాషాను పేర్కొనే విషయంపై తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఈ నెల 4న రాష్ట్ర బిసి కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, వెనకబడిన తరగతుల శాఖ కమిషనర్‌లు జిల్లాకు రానున్నట్లు ఆమె వెల్లడించారు. కమిషన్ ఆ రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన జనసామాజిక వర్గాల వారు ప్రజాప్రతినిధులు, ఆసక్తి ఉన్న వారి నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సి న అవసరమైన రిజర్వేషన్ల దమాషాపై వివిధ వర్గాల వారి అభిప్రాయాలను రాత పూర్వకంగా స్వీకరించడం జరుగుతుందని ఆమె



తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నల్గొండ జిల్లాకు సంబంధించి, మధ్యాహ్నం 12 గంటల నుండి 1.30 వరకు సూర్యాపేట జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని మధ్యాహ్నం 1.30 నుండి 2.30 గంటల వరకు భోజన సమయం ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని ఆమె తెలిపారు. అభిప్రాయాలను దరఖాస్తుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో (6) సెట్లను బిసి కమిషన్‌కు సమర్పించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి కాజా నజీమ్ అలీ తదితరులు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

శుక్రవారం జిల్లాలోని పలుధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సరైన తేమ శాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు, హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ఉండేందుకు గాను ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులతో కోరారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ మండలం చీమలగడ్డ నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరాగా తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆమె ఆదేశించారు. 17 శాతం లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకవచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. శాలిగౌరారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ కారణంగా హమాలీలు లేరని తెలుసుకోని జిల్లా స్థాయి నుండి ఆదేశాలు లేకుండా కొనుగోలు కేంద్రంస్థాయిలో నిర్ణయాలు తీసుకోవద్దని తక్షణమే హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. నకిరేకల్ మండలం చీమలగడ్డ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కువ తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకరాగా దానిని గమనించిన జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని ఈ విషయంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర వచ్చేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకరావడంతో పాటు శుభ్రంగా ఉండేలా తీసుకురావాలని కొనుగోలు కేంద్రం వద్ద వచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకోకుండా వారి పంట పొలాల వద్ద లేదా ఇళ్ల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకోని తీసుకవచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని అవసరమైన సౌకర్యాలతో పాటు లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.




# మిర్యాలగూడ వార్త

## ఘనంగా దీపావళి వేడుకలు

*మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త*

చెడుపై మంచి సాధించిన విజ యానికి ప్రతీకగా జరుపుకునే దీ పావళి వేడుకలు శుక్రవారం మిర్యా లగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘ నంగా జరిగాయి. కొత్త దుస్తులు ధరి ంచిన చిన్నా పెద్ద తెల్లవారు జామునే ఆలయాలకు బారులు తీరి మహాలక్ష్మి అమ్మవారికిప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సంప్రదాయరీతిలో నివాలీలు పట్టి దీవెనలు అందజేశారు. దీపావళిని పురస్కరించుకొని చిన్నా పెద్దా కుటుంబం సమేతంగా బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బాణా సంచా మోతలతో వీధులన్నీ మార్మోగాయి.



## రేషన్ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు అహ్వానం

**-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

*మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లుమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ పట్టణంతో పదిమండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 30 రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గుర్తించిన రిజర్వేషన్‌ప్రకారం షాప్‌లు కేటాయించబడుతాయని, అర్హులైన వారు నిర్ధారిత రుసుము చెల్లించి ఈనెల 4 నుండి 18వ తేది వరకుఆయా మండల తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని సబ్ కలెక్టర్ కోరారు.

## ఉమ్మడి జిల్లా జట్లకు క్రీడాకారుల ఎంపిక

*మిర్యాలగూడ, నవంబర్ 1 ప్రభాతవార్త*

ఖోఖో,అథ్లెటిక్స్, వాలీబాల్ విభాగాల్లో ఉమ్మడి జిల్లా జట్లకు క్రీడాకారుల ఎంపిక ప్రకటించిన తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీఇందిర శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4న అండర్ -19 అథ్లెటిక్స్ బాలబాలికలకు భువనగిరి సిఎస్ఎన్ఆర్ కళాశాలలో, 5న ఖోఖో క్రీడాకారులకుకనగల్ మోడల్‌స్కూల్క్స, 6న భువనగిరి సిఎస్ఎన్ఆర్ కళాశాలలో వాలీబాల్ జట్టు ఎంపిక నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులుసకాలంలో ధ్రువ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

## కాస్మోటిక్స్ చార్జీల పెంపుపై హర్షం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నందు నిర్వహించబడుతున్న 33 బిసి గురుకుల పాఠశాలలు, ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు తీపి కబురు అందించిన తెలంగాణ ప్రభుత్వం అంటూ హర్షం వ్యక్తం చేసిన బిసి గురుకుల ప్రిన్సిపాల్స్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి బి.సంధ్య తెలిపారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గురుకులాల యందు విద్యను అభ్యసించనున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంకా నాణ్యమైన, పౌష్టికమైన ఆహారం, కాస్మోటిక్స్ అందించాలన్న కోరికతో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యే విధంగా కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు . భారీగా పెరిగిన డైట్ మరియు కాస్మోటిక్స్ చార్జీలు 23.05.2017 విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు రూ.950 ఉండగా దీనిని ప్రస్తుతం రూ.1330కి గాను. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉండగా దీనిని ప్రస్తుతం రూ.1540కి గాను, ఇంటర్ నుండి పిజి వరకు రూ.1500 లను ప్రస్తుతం రూ.2100కి పెంచడంతో పాటు కాస్మోటిక్స్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు బాలికలకు రూ.120 ఉండగా ప్రస్తుతం 175కి, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు మరియు 11 సంవత్సరాలు పైబడిన బాలికలకు రూ.140 నుండి రూ.275కి పెంచడమైనది. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు బాలురకు (జుట్టు కటింగ్‌తో సహా) రూ.115 నుండి రూ.150కి గాను, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు మరియు 11 సంవత్సరాలు పైబడిన బాలురకు (జుట్టు కటింగ్‌తో సహా) రూ.115 నుండి రూ.200కి పెంచడం జరిగింది.

## ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**

ప్రభాతవార్త, సూర్యాపేట :

సూర్యాపేట మున్సిపాలిటీలోని క్రిష్ణ కాలనీ వార్డు నెం. 14లో ఇంటింటి సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ పకడ్బందీగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని క్రిష్ణ కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొన్ని ఇండ్లను సందర్శించి అతికించిన స్టిక్కర్ను పరిశీలించారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే కార్యక్రమాలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎన్యుమలేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతింకించాలన్నారు. ఇంటి జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్ డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, గౌసిద్దిన్ పాల్గొన్నారు.



# కోదాడ డిఎస్‌పికి కేంద్ర హోం మంత్రి దక్షత పతకం

**నేర పరిశోధనలో అత్యుత్తమమైన ప్రతిభకు గుర్తింపు**

**పతకం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**

ప్రభాతవార్త, సూర్యాపేట :

జాతీయ సమైక్యత దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) సందర్భంగా కేంద్ర ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖ నేర పరిశోధనలో అత్యున్నతమైన ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్ డియస్‌పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డికి 2024 సంవత్సరానికి "కేంద్ర హోం మంత్రి దక్షత పతాకాన్ని" ప్రకటించటం జరిగింది. 1998 నవంబర్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఎంపికైన మామిళ్ల శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో, రాచకొండ కమిషనరేట్ మరియు ప్రత్యేక నిఘా విభాగంలో పనిచేశారు. ప్రతిష్టాత్మకమైన ఐక్య రాజ్యసమితి శాంతి పరిరక్షణ దళానికి దేశం తరుపున ఎంపికై 2016-17 లో హైతీ దేశంలో పోలీస్ ఆపరేషన్స్ ప్లానింగ్ అధికారిగా పనిచేసారు. సంచలనాత్మక హాజీపూర్ కేసులో ముగ్గురు మైనర్ బాలికల అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని తన సాంకేతికత నైపుణ్యాన్నీ ఉపయోగించి స్వల్ప కాలంలోనే అరెస్టు చేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించటం జరిగింది. నర్సింహుల గూడెం ఫ్యాక్షన్ హత్య కేసు, మరో మూడు హత్య అనేక దోపిడీ, దొంగతనాల కేసులు చేదన మరియు దర్యాప్తును తనదైన శైలీలో కృషి, పట్టుదలతో చేసి అనేక కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా విధులను



నిర్వహిస్తూ, అనేక సందర్భాల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. 26 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో అనేక కీలకమైన శాంతి భద్రతల విషయాల్లో, సామాజిక విషయాల్లో, పోలీసు ప్రజా సంబంధాలను పటిష్టం చేయటంలో అనేక తీవ్రవాద, దోపిడీ, హత్య, మనుషుల అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల కేసుల్లో తన ప్రతిభ పాటవాలను గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు ఉన్నతాధికారులు, గతంలో కూడా పోలీస్ సేవ పతాకాన్ని, తెలంగాణ రాష్ట్ర శైర్య పతాకాన్ని ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ బహుకరించటం జరిగింది. అంతేకాకుండా 2015 లో పంజాబ్‌లో జరిగిన అఖిల భారత స్థాయి డ్యూటీమీట్‌లో ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజక పతాకాన్ని సాధించారు.

## కుటుంబ సర్వేకు అందరు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త



నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలి త్రిపాఠి కోరారు. ముఖ్యంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు పకడ్బందీగా వివరాలను సేకరించాలన్నారు. శుక్రవారం ఆమె సమగ్ర కుటుంబ సర్వే విషయమై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఎన్యుమరేటర్ వద్ద ఎన్యుమరేషన్ మ్యాప్, స్టిక్కర్, ఇండ్ల జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో నిర్ధేశించిన ఎన్యుమరేటర్లతో పాటు రిజర్వులో మరికొంత మంది ఎన్యుమరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిఓలు ఎన్యుమరేటర్ల సర్వేను పరిశీలించాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానించిన నాగం సుధాకర్‌రెడ్డి

నూతనకల్,1నవంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమీషన్ సభ్యులుగా నియమితులైన డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దేవరకొండ సాయి పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

నూతనకల్,1నవంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు గురువారం దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సంధ్యాదీపారాధనలను ప్రారంభించి ఇంటి ఆరు బయట ప్రాంగణాలలో వరుసగా దీపాలను వెలిగించి దీపపు కాంతుల నడుమ చిరునవ్వులు నవ్వుతూ కేరింతలు కొడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## జాతీయ ఐక్యత దినోత్సవం

ప్రభాతవార్త, సూర్యాపేట :



సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయములో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాలవేశారు. నివాళి అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డిలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నందు ఎఆర్ డియస్‌పి నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్‌యస్ఐలు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేఖర్‌సిబ్బంది పాల్గొన్నారు.

## యల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

**...కీసర సంతోష్‌రెడ్డి**

మోతె,1నవంబర్,ప్రభాతవార్త:



గురజాల యల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై ఎనిమినేటర్లకు శిక్షణ

మోతె,1నవంబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వం నిర్వహించే సమగ్ర సర్వేను ఎనిమినేటర్లు పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ సంఘమిత్ర ,ఎంపిడివో ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో సమగ్ర సర్వేపై ఎనిమినేటర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16నుండి 18వరకు ఎనిమినేటర్లకు కేటాయించిన గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన అంశాలను సమగ్ర కుటుంబ సర్వేను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్ ఆధ్వర్యంలో వేకువ జామున 5 గంటలకు స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకసేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి



ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, వెంకటేష్ శర్మ, కంబాల పల్లి ఆంజనేయులు, తిరుమలేష్, శేఖర్, కుమార్, శ్రీను, పాక జహంగీర్, నల్లమాసు ధానయ్య, దయానంద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో 105వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక సివిల్ సప్లై గోదాం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే ఆనాడు అమెరికా నగరం శ్రీకాకుళం నగరంలో కానుపురంలో 18 గంటల పని విధానాన్ని ఆనాడు బ్రిటిష్ సామ్రాజ దేశానికి వ్యతిరేకంగా



పోరాడి ఎనిమిది గంటల పనిని దక్కించుకున్న చరిత్ర ఏఐటీయూసీదే అని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజులలో కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను వ్యతిరేకంగా ఉద్యమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుటూరు శీను, వెంకటేష్, ఉప్పలయ్య, జాంగిర్, చంద్రయ్య, బీరయ్య, రమేష్, గజరాజు, సంపత్, దొంతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా కళ్లెం కృష్ణ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం కృష్ణ నియామకం అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్‌ల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. బీసీలందరిని ఐక్యం చేసి, బీసీలకు రావాల్సి న వాటాపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వెల్లడించారు. బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు.



## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

జిల్లాలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ధాన్యం గతం కన్నా తక్కువగా వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వెంటనే కొనుగోలును చేపట్టాలని అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో రిజిష్టర్‌లను, రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట మండల ఎంపీడీవో రాములునాయక్, ప్రత్యేకాధికారి రాజారామ్, డిప్యూటీ తహసిల్దార్ షఫీయుద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, ఏపీఎం పకీరయ్య, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలి

### - నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్

*నేరేడుచర్ల నవంబర్ 1 ప్రబాతవార్త*

ఈనెల 4న నల్లగొండలో జరిగే ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయవద్దని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మయుద్ధ మహాసభతో రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమం మొదలవుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, నాయకులు పోతుంగటి మధు, నన్నెపంగు నాగేష్, పల్లెపంగ వెంకన్న, మచ్చ సైదులు, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.



## సర్వేలో పాల్గొనని ఐసిడిఎస్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని పలువురు ఐసిడిఎస్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకాజు నోటీసులు జారీ చేశారు. ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్నా అంగన్వాడీ టీచర్స్‌కు సమగ్రకుల గణన సర్వే చేయడానికి విధుల్లో పాల్గొనాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ సర్వేలో పాల్గొనని సిబ్బందికి కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు జారీ అయినవారిలో యాదగిరిగుట్ట మండలంలో కె.శోభారాణి, అనురాధ, బండ మీన, ఎన్.రమణ, ఎండీ.అక్తర్ సుల్తాన్, పి.సుజాత, వి.రమాదేవిలు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కోడపర్తి వెంకటేష్ కుటుం బానికి పలువురు దాతలు ఆర్థిక సాయ ం అందజేశారు. దాతల నుంచి సేకరించిన ఆర్థిక సహాయం రూ.7,80 0లను వెంకటేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద కాలంలో ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన దాతలను స్థానికులు అభినందించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## రాజాపేటలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*రాజాపేట నవంబర్ 1, ప్రభాతవార్త :*



రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని, 20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి గరీబి హటావోతో పేదరికాన్ని, అసమానత్వాన్ని తగ్గించిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా దీపావళి, లక్ష్మి పూజలు

*రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :*



దీపావళి పర్వదినం లక్ష్మి పూజలు కార్యక్రమాలను రాజాపేట మండలంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళహారతులు సమర్పించారు. అనంతరం బాణాసంచాలు కాలుస్తూ పండుగను కొనసాగించారు. సాయంత్రం వర్తక వ్యాపారులు, పలువురు లక్ష్మి పూజలను జరుపుకున్నారు. కార్యక్రమాల విశేషాన్ని బ్రాహ్మణోత్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## కాల్వపల్లిలో కుల గణన సర్వే

### -డిపిఓ ఆకస్మీక తనిఖీ

*రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో కొనసాగుతున్న కుల గణన సర్వేను శుక్రవారం డిపిఓ, రాజాపేట మండల ప్రత్యేక అధికారిణి సునంద ఆకస్మీకంగా సదర్శించారు. సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిషన్, రాజాపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజ నరేష్, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయ సిద్దంగా దీపావళి

**- దీపాలతో వెలుగొందిన వీధులు, గృహాలు**

**- బాణసంచా పేలుళ్లతో మార్మోగిన వీధులు**

*నేరేడుచర్ల నవంబర్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో దీపావళి పండుగను గురువారం, శుక్రవారం అత్యంత సాంప్రదాయసిద్దంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దీపావళి మొదటి రోజుగురువారం గృహాలలో భక్తి శ్రద్దలతో నివాళులు తీసుకున్నారు. రెండవరోజు శుక్రవారం ఆయా గృహాల్లో వేద మంత్రాలతో సంప్రదాయ సిద్దంగా భక్తి శ్రద్దలతో దీపావళి నోములు నోచుకున్నారు. ఆడపడుచులను, బంధువులను పండుగకు ఆహ్వానించడంతో గృహాలన్నీ కోలాహలంగా కనిపించాయి. మహిళలు గృహాల ముందు దీపాలు వెలిగించడంతో గృహాలు, వీధులు మొత్తం కాంతులతో వెలుగొందాయి. దీపావళి వేడుకలను యువతీ, యువకులు, పిల్లలు బాణసంచా పేల్చి ఆనందోత్సాహాలతో నిర్వహించారు. జనావాసాల మధ్యనే బాణసంచా విక్రయాలు......మిర్యాలగూడ- కోదాడ ప్రధాన రహదారి వెంటనే బాణసంచా విక్రయాల దుకాణాల వద్దకు వచ్చిన ద్విచ క్ర వాహనాలు



మొత్తం రోడ్డు వెంటనే ఆపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. కొంతమంది విక్రయదారులు ఊరి బయట ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయగా మరికొంత మంది గృహాల మధ్యనే, ప్రధాన రహదారి వెంటనేబాంబుల వి క్రయాల దుకాణాలు ఏర్పాటు చేపట్టడంతో పలువురు అధికారుల తీరును విమర్శిస్తున్నారు. కొంత మంది యువత దుకాణాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పోస్టులు పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా జనావాసాల మధ్య బాణసంచా విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హుజూర్ నగర్ వార్త

# కార్మికుల సంక్షేమమే ఏఐటియుసి లక్ష్యం

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త*

కార్మికుల సంక్షేమమే ఏఐటియుసి లక్ష్యమని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవంను స్థానిక అనుమాల లింగయ్య భవన్‌లో కార్మికులు, సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆ విష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యంకు పూర్వమే ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. 1920లో ఏర్ప డిన ఈ కార్మిక సంఘానికి జవహర్‌లాల్ నెహ్రు, సుభాష్ చంద్రబోస్ వంటి మహా నాయకులు నాయకత్వం వహించారని ఈ సందర్భంగా తెలిపారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన పార్లమెంట్‌లో, దేశం లోపల అనేక



ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐటియుసిది అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం అమలుకై పోరాడింది ఏఐటియుసి అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలతో హక్కు లను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, ప్రసాద్, జక్కుల రమేష్, శ్యాంసన్, యల్లావుల రమేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

**- తహసిల్దార్ జ్యోతి**

*మేళ్లచెరువు నవంబర్ 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీకస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి అన్ని శాఖల ఉద్యోగుల సర్వే అవగాహన సదస్సులో తహ సిల్దార్ జ్యోతి మాట్లాడుతూ మం డలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి కుటుంబ సర్వే సమ గ్రంగా, సమర్థవంతంగా నిర్వ హించాలని కోరారు. ప్రతి కుటుంబం నుంచి 79 అంశా లపై పూర్తి కుటుంబ సమాచారం శ్రద్ధగా సేకరించి తప్పులు లేకుండా సర్వే ఫారాలు నింపాలని అన్నారు. 98 మంది ఎన్యుమరేటర్లకు, 10 మంది సూపర్‌వైజర్లకు కుటుంబ సర్వే సేకరణ గురించి వివరంగా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సులో ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ, ఎంఈఓ కాకుమాను వెంకటరెడ్డి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ మోషన్ బాబా, ఏఎస్ఓ సుదీప్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహాల నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇవ్వాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు నిర్మించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందించినట్లుగానే పేదలకు, కార్మికులకు ఉచితంగా ఇసుకను అందించాలని సిఐటియు భవ న నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణ భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు శీలం వేణు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ నాగేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పులు చేసుకుంటూ సొంత గృహం నిర్మించుకోవడానికి అవసరమైన ఇసుక మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించడం వల్ల ఇండ్లు కట్టుకోలేని స్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించి పేదలను, కార్మికులను ఆదుకోవాలన్నారు.ఇసుక ధర లు ఆకాశన్నంటడంవల్ల భవన నిర్మాణాలు ఆగిపోయి కార్మికులకు ఉపాధి సైతం ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. ప్రభుత్వం తరపున నిర్మించే ఇందిరమ్మ గృహాలలో నిర్మాణ పనులకు



కూలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉప్పుతల వెంకన్న, మండ ల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, నాయకులు కంచుపాటి రాంబాబు, ఉప్పుతల రామకృష్ణ, కూరాకుల వీరనాగేశ్వరరావు, నరేష్, నకిరెకంటి అంజయ్య, కలకొండ వీరస్వామి, షేక్ జాన్ సైదా, కడియం మల్లేశ్వరరావు, వెంకట నర్సు, రాములు, ఉపేందర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీను,పద్మ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు నవంబర్ 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వీరమణి కళామండలి అధ్యక్షులుగా సాద వీరమ్మ

*మేళ్లచెరువు నవంబర్ 1 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం మండల స్థాయి కళాకారుల సమావేశం జరిగింది. మండలంలో కళారంగంను అభివృద్ధి చేసేందుకు వీరమణి కళా మం డలిని ఏర్పాటు చేశారు. కళామండలి అధ్యక్షులుగా సాద వీరమ్మ, ఉపాధ్యక్షులుగా గద్దం వేలాద్రి, కార్య దర్శిగా జనిగె వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సాద కొండయ్యతోపాటు 9 మం దిని సభ్యులను, 8 మంది గౌరవ సలహాదారులను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

# రూ.14,500ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన 25వ వార్డు పరిధిలోని సీతారాంనగర్‌కు చెందిన ములకలపల్లి ఉదయ్‌కు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ రూ.14,500ల చెక్కు ను ఉదయ్ తండ్రి ములకలపల్లి రాముకు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అం దజేశారు. సిఎం సహాయ నిధితో పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక చేయూతగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్దండ వీరారెడ్డి, చంద్రశేఖర్, దగ్గుపాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుకు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త*

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన కోదాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగవీటి రామారావును హుజూర్‌నగర్‌కు చెందిన పలువురు కా ంగ్రెస్ నాయకులు కలిసి శుక్రవారం కోదాడలో ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి పూలమాలలు, శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన నాయకులకు గుర్తింపు ఉంటుందని అనడానికి రామారావుకు పదవి దక్కడం నిదర్శనమ న్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్, నాయకులు మేళ్లచెరువు ముక్కంటి, ఎడవెల్లి వీరబాబు, రడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి జన గర్జన సభను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల నవంబర్ 1 ప్రభాతవార్త*

ఈనెల 3న మిర్యాలగూడలో జరిగే బిసి జన గర్జన సభను జయ ప్రదం చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. నేరేడుచర్లలో శుక్రవారం బిసి సంఘంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిసిల హక్కులను కాపాడుకోవడం కోసం అందరు ఐక్యంగా కలిసి మెలిసి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, పేరబోయిన వీరయ్య, తునికిపాటి మల్లాచారి, తాళ్లూరి రమేష్, జగన్నాధాచారి, శ్రీను, వెంకట్, చంద్రయ్య, శ్రీనివాస్, శేఖర్, చారి తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వేను పరిశీలించిన సూర్యాపేట ఆర్డీఓ



__తిరుమలగిరి 01 ప్రభాతవార్త__

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేను తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలోని 7వ వార్డులో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వేణుమాధవ్‌రావు శుక్రవారం నాడు పరిశీలించారు. గ్రామంలోని మరియు వార్డులలో సర్వేలలో ఏలాంటి అవకతవకలు జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, ఎంపిఎస్ఒ, ఎన్యుమరేటర్లు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు




__తిరుమలగిరి 01 ప్రభాతవార్త__

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఇందిరాగాంధీ ఎన్నో మంచి పనులు చేసిందని ఆమె అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మూల అశోక్‌రెడ్డి, పిఏపిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎన్ఎస్‌యుఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ రామ్‌గౌడ్ శ్రీలత, వంశీ నాయిని కృష్ణ, పత్తెపురం సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై శిక్షణ



__తిరుమలగిరి 01 ప్రభాతవార్త__

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణనపై సర్వే యొక్క శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎన్యుమనేటర్లు సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, ఎంపిడిఓ లాజర్, ఎంఈఓ శాంతయ్య, ఎంపిఓ భీంసింగ్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమనేటర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపర్‌వైజర్లు, మాస్టర్ ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం




__తుంగతుర్తి 01 ప్రభాతవార్త__

ఏఐటియుసీ పోరాటాల చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం అని ఏఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద ఏఐటియుసీ యూనియన్ అధ్యక్షులు బొంకూరి ఎల్లయ్య ఏఐటియుసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ ఏఐటియుసీ వ్యవస్థాపక దినోత్సవం 1920 అక్టోబర్ 31న ఎంపైర్ థియేటర్ బొంబాయిలో ఏఐటియుసిని స్థాపించుకోవడం జరిగిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం పనికి తగిన వేతనం ఇవ్వాలని కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం పోరాటాలు చేసే ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది గుగులోతు రాజారాం, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు కోట రామస్వామి, నాయకులు మల్లెపాక వెంకన్న, బొంకూరు జలందర్, అవిలయ్య, మల్లెపాక సుధాకర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్నను సన్మానించిన బాలకృష్ణ

__నాగారం 01 ప్రభాతవార్త__

రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నను శుక్రవారం ఐఎన్‌టియుసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పక ప్రతిఫలం దక్కుతుందని అన్నారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు గొలుసుల మహేష్, వల్లపు రమేష్, కొడదల రాజ్ తదితరులు ఉన్నారు.



## మృతుల కుటుంబాలకు జగదీష్‌రెడ్డి పరామర్శ

__నాగారం 01 ప్రభాతవార్త__



నాగారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మర్రిపల్లి రాములు, ఒద్దిగళ్ల మహేష్ కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట దోమల బాలమల్లు, కూరం వెంకన్న, చిప్పలపల్లి బాలస్వామి, చిప్పలపల్లి రాములు, పేరాల యాదగిరి, కుంటపల్లి సుధాకర్, యాల వెంకన్న, సైదులు, మల్లేష్ తదితరులు ఉన్నారు.




## హనుమాన్ భజన భక్తులకు డ్రెస్సులు పంపిణీ

__తిరుమలగిరి 01 ప్రభాతవార్త__



తిరుమలగిరి మండలంలోని గుండెపురి హనుమాన్ భజన భక్త మండలి సభ్యులు అడగగానే 20 వేల రూపాయల భజన డ్రెస్సులను గుండెపురి రామలింగేశ్వర స్వామి ఆలయంలో భజన భక్తులకు డ్రెస్సులను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గాయకులు పాలకుర్తి శ్రీకాంత్, ఆలయ చైర్మెన్ పాలకుర్తి ఉపేందర్, భజన మాస్టర్ చిరంజీవి, హనుమాన్ భజన భక్త మండలి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరి కరపత్రం ఆవిష్కరణ

__తిరుమలగిరి 01 ప్రభాతవార్త__



డిఎస్పీ కార్యకర్తల మహా సమ్మేళనం నవంబర్ 3న కెబిఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్, ఆదిభట్ల, హైదరాబాద్‌లో జరుగుతుందని ఈ సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాన్ని జిల్లా కమిటి సభ్యులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 90 శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, డిఎఫ్‌సి ప్రజలందరు కార్యకర్తల సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పేరాల వీరేష్, అందీప్, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

__తుంగతుర్తి 01 ప్రభాతవార్త__

మండల పరిధిలోని బండరామారం గ్రామ ఐకెపి సెంటర్‌లో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నిరసన తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం దొడ్డు ధాన్యానికి కూడా 500 బోనస్ ఇవ్వాలని దొడ్డు ధాన్యం సన్న ధాన్యం ఒకేచోట అన్ని ఐకెపి సెంటర్లలోనే కొనే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు రాకముందే కొనుగోలు ప్రారంభించాలని ఇప్పటికే 20 రోజుల నుండి రైతులు ఐకెపి కల్లాలలోనే ధాన్యం పోశారని ఇప్పటికి ఇంకా మిల్లులు అలాట్‌మెంట్ చేయలేదని తక్షణమే మిల్లులు అలాట్‌మెంట్ చేసి కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పులుసు ఉప్పలయ్య, కోటమర్తి సైదులు, కొల్లూరి మహేందర్, గడ్డం సూరయ్య, చల్ల ఏకస్వామి, రేగటి ఎల్లయ్య, వెంకన్న, బైరోజు సోమనర్సయ్య, వాసుదేవ్, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్వీ దర్గా ఉత్సవాలకు హాజరైన వద్యా రమేష్‌నాయక్

రూ.50వేల విరాళం అందజేత



**డిండి, నవంబర్ 1, ప్రభాతవార్త** డిండి మండలకేంద్రంలోని గ్యార్వీ దర్గాషరీఫ్ ఉత్సవాలకు బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్యా రమేష్‌నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనకు దర్గా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. దర్గా అభివృద్ధికి తనవంతు సహాయం అందజేయనున్నట్లు రమేష్‌నాయక్ వెల్లడించారు. అనంతరం కమిటీ సభ్యులకు రూ.యాభైవేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీను, గుర్రం సురేష్, మహ్మద్ రషీద్, ఫీర్ మహ్మద్, జంతుక రేణయ్య, జహంగీర్, రామచంద్రయ్య, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలకు సన్మానం

డిండి,నవంబర్ 1,ప్రభాతవార్త



డిండి మండలకేంద్రంలోని గ్యార్వీ దర్గా షరీఫ్ ఉత్సవాలకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను శుక్రవారం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో దర్గా అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, పొలం లక్ష్మణ్, పున్న దినేష్, వావిళ్ళ సలయ్యా, గడ్డమీది సాయి, భయ్యా మల్లయ్యా, ఎంఏకలీం, రాజేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటయ్యా, రహీం, ఖాదర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమ కాలుష్యంపై ఆరెగూడెం రైతుల ధర్నా



**చౌటుప్పల్, నవంబర్ 1, ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం ఆరెగూడెంకు చెందిన రైతులు దివీస్ కాలుష్యంతో గ్రామంలో నివాసం ఉండే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపిస్తూ గురువారం పరిశ్రమ గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ దివీస్ పరిశ్రమ కాలుష్యంతో భూగర్భ జలాలు పూర్తిగా విషతుల్యం అవుతున్నాయన్నారు. మూగ జీవాలు కనీసం నీరుతాగలేని విధంగా జలాలు కలుషితం అయ్యాయన్నారు. ప్రజలు సైతం అనారోగ్యాలకు గురైతున్నారని ఆరోపిస్తూ ప్లే కార్డులతో పరిశ్రమ ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. చౌటుప్పల్ ప్రాంతం కాలుష్యంతో మరో పటాన్‌చెర్వుగా అయ్యే పరిస్థితి ఉందని, ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని కాలుష్యంను అరికట్టాలన్నారు. పరిశ్రమ గేటు వద్ద ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ యాదగిరి పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా రైతులు మొండికేసి అక్కడే బైఠాయించారు. గత కొంత కాలంగా పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించినా ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. పరిశ్రమ యాజమాన్యం, ఉన్నతాధికారులతో సంయుక్తంగా మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బద్దం అంజయ్యా, సామ జనార్ధన్‌రెడ్డి, గుండెబోయిన బాలకృష్ణ, రాములు, ఉయ్యాల రాములు, పిసాటి ముత్యాంరెడ్డి, శంకర్‌రెడ్డి, బక్కయ్యా, మల్లేశం, సుందరయ్యా, లింగస్వామి, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందిలేకుండా చూడాలి





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కట్టంగూర్,నవంబర్ 1,ప్రభాతవార్త** సరైన తేమశాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు, హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు, అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాలవద్ద వేచి ఉండకుండా ఉండేందుకుగాను, ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులతో కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కట్టంగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆమె ఆదేశించారు. 17% లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరైన తేమశాతంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద వారు వేచి ఉండాల్సిన అవసరం లేదని, అలాగే ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని వెంటనే పంపించాలని నిర్వాహకులతో చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సౌకర్యాలతో పాటు లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా కేంద్రాల వారిగా తగు ఆదేశాలను జారీ చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్, కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, పిఎసిఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి, వివిధశాఖల అధికారులు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆదర్శప్రాయుడు రామానుజాచార్యులు

– మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి





**హాలియా, నవంబర్ 1 ప్రభాతవార్త:** సామాజిక సేవా రంగాల్లో రామానుజాచార్యులు చేసిన సేవలు మరువలేనివని నేటి తరానికి ఆదర్శప్రాయుడని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కీర్తిశేషులు ముదుంబై రామానుజాచార్యులు మొదటి వర్ధంతి సందర్భంగా హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నియోజకవర్గ పాఠశాలల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజాచార్యులు సేవా రంగాల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని లయన్స్ క్లబ్ గవర్నర్‌గా పలుమార్లు పనిచేసే సామాజిక సేవలకు నిలువుటద్దంగా మారారని పేర్కొన్నారు. ఆయన తనకున్న స్నేహాన్ని గుర్తు చేశారు. హాలియాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో రామానుజాచార్యులు కీలకపాత్ర వహించారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేశారన్నారు. అనంతరం పోటీల్లో బాలుర విభాగాల్లో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ హాలియా ద్వితీయ మైనార్టీ గురుకుల తృతీయ బహుమతి ట్రైబల్ వెల్ఫేర్, చతుర్ధ బహుమతి జడ్పీహెచ్ఎస్ పులిచర్ల బాలికల విభాగంలో బీసీ గురుకుల హాలియా ద్వితీయ బహుమతి కేజీబీవీ, హాలియా తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ యాచారం చతుర్ధ బహుమతి మోడల్ స్కూల్ నిడమనూర్ తదితర జట్లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రామానుజాచార్యులు కుటుంబ సభ్యులు, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, ఎంఈవోలు గుండా కృష్ణమూర్తి, శ్రీనివాస్, సత్యనారయణ రాజు, పూర్వ విద్యార్థులు కుకడాల ఆంజనేయులు, జలీల్ పాషా, మలిగిరెడ్డి నాగిరెడ్డి, ఎస్.ఆంజనేయులు, ఎస్‌కె.అబ్బాస్, షరీఫ్, ఆదిరెడ్డి, కాకునూరు వెంకటేశం, చాపల నరేందర్, ఎస్. శ్రీనివాస్, వెంకయ్యా, వెంకట్ రెడ్డి, మోసిన్ ఆలీ, అన్నపూర్ణమ్మ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకలకు సాయిమందిరం ముస్తాబు

**నడిగూడెం,నవంబర్1,ప్రభాతవార్త :** భక్తుల విరాళాలతో నిర్మితమైన దినదినప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతూ భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్న నడిగూడెం శ్రీషిరిడిసాయిబాబా వారి మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. ఈ నెల 4న సోమవారం ఉదయం 4.30 గంటలకు బాబా వారికి మంగళ స్నానం, సుప్రభాత సేవా, కాగడ హారతి, విఘ్నేశ్వర పూజలతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం అవుతాయి. అఖండ సాయినామ సంకీర్తన 24 గంటలు నిర్వహిస్తారు. ఈ నెల 5న ఉదయం 4.30 గంటలకు సుప్రభాత సేవ, కాగడ హారతి, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్ర నామపూజలు, ఆధ్యాత్మిక సందేశాలు, సాయి సత్సంగం, భజనలు, అన్నదాన కార్యక్రమాలు, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు. ఈ మేరకు నిర్వహకులు వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని షిరిడి సాయి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు, రేపాల పురుషోత్తం, రమణారావు కోరారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

రూ. 10వేలు తక్షణ సాయం అందజేసిన తహశీల్దార్ క్రిష్ణ నాయక్

**చిట్యాల రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల భర్త మల్లేష్ గత కొంతకాలం క్రితం మృతి చెందగా తనకున్న ఓ కుమారుడు, కుమార్తెతో కలిసి గ్రామంలోని ఓ పూరి గుడిసెలో నివసిస్తుంది. ఆమె చిట్యాల సమీపంలోని ఓ హోటల్లో కార్మికురాలుగా పనిచేస్తుంది. కాగా గురువారం ఆమె హోటల్లో పనికి వెళ్ళగా వెలిమినేడులోని ఆమె నివాసం ఉంటున్న గుడిసెకు ప్రమాదవశాత్తుతో విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నాయి. దీంతో ఆమె పూరి గుడిసె నిత్యావసర వస్తువులతో పాటు ఇతర వంట సామాగ్రి, బట్టలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. దీంతో సంఘటన స్థలాన్ని తహశీల్దార్ క్రిష్ణనాయక్ సందర్శించి రూ. 10వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# బుద్ధవనాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

*నాగార్జునసాగర్ 01 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డా.పటేల్(దాజి)తో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహార్‌లో బుద్ధవనం లే అవుట్, విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు. మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుద్ధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి.ప్రకాష్‌రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి, దాజికి వివరించారు. నాగార్జునసాగర్, బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు విజయ విహార్‌లో ఉన్న స్థలం వివరాలు అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపన్యస ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను ఇతర ప్రదేశాలను పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక శాసన సభ్యులు కె.జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యాటకశాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆసియా దేశాల నుండి ఎంతోమంది బౌద్ధులు, ఇతరులు వస్తున్నారని ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు. స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్‌తో పాటు ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని నాగార్జునసాగర్‌తో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు విజయ విహార్‌లో స్థానిక శాసన సభ్యులు కె.జయవీర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం కొండలు, ఇక్కడ పరిసరాలు, బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి.ప్రకాష్‌రెడ్డి, ఓఎస్‌డి సుధాకర్‌రెడ్డి, బుద్దిస్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్ ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి బుద్ధవనం సందర్శించారు. బుద్దిస్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి బుద్ధవనం విశేషాలను మంత్రికి వివరించారు. టూరిజం ఎండి.ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.





# ఎగనామం పెట్టిన అధికారులపై కొరడా

## -సోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

## -ఆకస్మిక తనిఖీలతో హడల్

*గుండాల ప్రభాతవార్త:*

విధులకు ఎగనామం పెట్టిన వివిధ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు కొరడా జలపిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన గుండాల మండలంలోని తహసిల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడంతోపాటు మండల కేంద్రంతోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.




ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.వెంకటేశం, ఎంపీహెచ్ఎస్ కరుణ, పీహెచ్ఎన్‌లు వనజ కుమారిలు విధులకు ఎగనామం పెట్టడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోకాస్ నోటీసులు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం గుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆ సమయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు సెంటర్‌లో టాబ్స్, మాయిశ్చరైజర్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్ తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్య కార్య నిర్వహణ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ విస్తరణ క్రాంతి కుమార్‌తో ఫోన్లో మాట్లాడి తేమ యంత్రాలు ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అందుబాటులో లేకపోవడం వీరికి షోకాజ్ నోటీసలు ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వ ఉండకుండా రైస్ మిల్లులకు తరలించాలని డీఎం సివిల్ సప్లై, జిల్లా పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. గుండాల ముఖ్య కార్య నిర్వాహణ అధికారి నాగయ్య, అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ అధికారి క్రాంతి కుమార్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.కృషారెడ్డి, తహసిల్దార్ జలజ కుమారి, వైద్యాధికారి డాక్టర్ హైమావతి, అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ప్రభాతవార్త:*

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, ధరణిలో దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుండాల, ఆలేరు, అడ్డగూడూర్, తహసిల్దార్ కార్యాలయాలు, ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ, తహసిల్దార్‌తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ధరణిపై తహసిల్దార్‌తో సమావేశం నిర్వహించారు. ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే నమోదు వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే క్షేత్రస్థాయిలో పర్యటించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సేకరించిన వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజు వారీగా సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహద పడాలన్న ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతుందని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికి ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్‌లను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని, అన్ని వివరాలను ఒక్కటికి రెండు సార్లు సరి చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ లక్ష్మి, మండల తహసిల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## -పూజలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరత్ ఋతువు ఆశ్వయుజము, కష్టపక్షం అమావాస్య సందర్భంగా భువనగిరి శుక్రవారం పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయానికి రాష్ట్ర మంత్రి, ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా దేవస్థానం సిబ్బంది స్వాగతం పలకగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తిరుపతిగా పిలువబడే శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించే విధంగా స్వామివారి కృప ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూరా వెంకటేష్, తంగళ్ళపల్లి రవికుమార్, రాష్ట్ర సేవాదల్ కార్యదర్శి పిట్టల బాలరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ, మైనార్టీ లీడర్ కరీం భాయ్, సుధాకర్, నరసింహ యాదవ్, నాయిని వెంకటేష్, దర్గా ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

